# తెలుగురాష్ట్రం

తెలుగు దినపత్రిక

APTEL/2016/66202

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 125 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 25 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 125 25-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## హాస్టల్‌లో విద్యార్థులకు అస్వస్థత

**తిరుపతి, జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని బీసీ బాలుర హాస్టల్లో ఆహారం కలుషితమైంది. ఉదయం అల్పాహారం తీసుకున్న 16 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే.. చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కు విద్యార్థులను తరలించారు. ఈ ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## నేడు శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర

**హైదరాబాద్ జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆరుసార్లు వాయిదా పడుతూ వస్తున్న శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్రకు ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయింది. యాక్సియం-4 మిషన్‌పై మంగళవారం నాసా కీలక అప్‌డేట్ ఇచ్చింది. జూన్ 25న మధ్యాహ్నం 12:01 గంటలకు రోదసి యాత్ర ప్రారంభం కానుందని పేర్కొంది. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో దీన్ని ప్రయోగించనున్నట్లు వెల్లడించింది. వాస్తవానికి ఈనెల 10న స్పేస్ లాంచ్ సెంటర్ ఉన్న ఫ్లోరిడా ప్రాంతంలో వాతావరణం అనుకూలించకపోవడం, అనంతరం పలుమార్లు టెక్నికల్ సమస్యలు తలెత్తడంతో ఇప్పటికి రోదసి యాత్ర ఆరు సార్లు వాయిదా పడింది. స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన డ్రాగన్ వ్యోమ నౌకలో వీరు రోదసిలోకి వెళ్లనున్నారు.

అయితే, ఈ స్పేస్ క్యాప్సూల్‌న

- తరువాయి 2లో..

### ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణకు గంటల్లోనే తూట్లు..


## మళ్లీ క్షిపణుల మోత!


- ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం
- ఉత్తర ఇజ్రాయెల్‌లో మోగిన ప్రమాద సైరన్లు, ప్రజలు అప్రమత్తం
- ఇరాన్‌కు గట్టి బుద్ధి చెబుతామన్న

**ఇజ్రాయెల్ రక్షణ మంత్రి**

పశ్చిమాసియాలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలకు తెరదించుతూ కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గంటల్లోనే ఉల్లంఘనకు గురైంది. ఒప్పందం అమల్లోకి వచ్చిన రెండు గంటలకే ఇరాన్ తమపై బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసిందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) తీవ్ర ఆరోపణలు

- తరువాయి 2లో..





## షాకిచ్చిన రైల్వే..

- జులై 1 నుంచి టికెట్ ధరల పెంపు
- నాన్-ఏసీ మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కిలోమీటర్‌కు ఒక పైసా పెంపు
- తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి
- తత్కాల్ బుకింగ్‌లో అధీకృత ఏజెంట్లపై ఆంక్షలు


**న్యూఢిల్లీ జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భారతీయ రైల్వే ప్రయాణికులపై ఛార్జీల భారం మోపడానికి సిద్ధమైంది. కొన్నేళ్లుగా స్థిరంగా ఉన్న ప్రయాణ ఛార్జీలను స్వల్పంగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ పెరిగిన ఛార్జీలు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో పాటు, తత్కాల్ టికెట్ బుకింగ్ విధానంలో కూడా భారతీయ రైల్వే కీలక మార్పులు చేసింది. ఇకపై తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ ప్రామాణీకరణ తప్పనిసరి కానుంది.

**స్వల్పంగా పెరగనున్న ప్రయాణ ఛార్జీలు**

వివరాల్లోకి వెళితే, నాన్-ఏసీ మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణ ఛార్జీ కిలోమీటర్‌కు ఒక పైసా చొప్పున పెరగనుంది.

- తరువాయి 2లో..



## ముగిసిన ఏపీ క్యాబినెట్..

- 42 అంశాలకు ఆమోదం ...
- బనకచర్లపై కీలక వ్యాఖ్యలు
- అమరావతిలో మలివిడత భూసేకరణ కేబినెట్ కీలక నిర్ణయం

**అమరావతి జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ అమరావతిలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇక పోలవరం, బనకచర్ల ప్రాజెక్టుపై ప్రత్యేక చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ అమరావతిలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

- తరువాయి 2లో..



## రైతు భరోసా విజయోత్సవం..

**హైదరాబాద్ జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్రవ్యాప్తంగా నేడు రైతు భరోసా విజయోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులందరూ పాల్గొన్నారు. వానాకాలం పంటకు రైతు భరోసా నిధుల జమ ఇవాల్టితో పూర్తి అయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లో రూ.9 కోట్ల నిధులు జమ చేసినందుకు, ఘనంగా సంబురాలు జరపాలని కేబినెట్ నిర్ణయించింది. రైతుభరోసా నిధుల జమ నేటితో పూర్తి కానుంది. ఈ నెల 16న ఖరీఫ్ సీజన్‌లో 70 లక్షల 11 వేల 984 మంది రైతులకు, కోటీ 49 లక్షల 35 వేల ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన రైతు భరోసా నిధుల జమ ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ

- తరువాయి 2లో..



## బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది

### రామ్మోహన్ నాయుడు



**అమరావతి జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో తీవ్రంగా దెబ్బతిన్న బ్లాక్ బాక్స్ విదేశాలకు తరలింపు అంశంపై కేంద్ర విమానయన మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉందని, దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బృందం పరిశీలిస్తోందని పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.విశ్లేషణ కోసం బ్లాక్‌బాక్స్ విదేశాలకు పంపుతున్నారా..? అని పూణెలో జరిగిన ఓ సమ్మిట్‌లో కేంద్ర మంత్రి విలేఖరులు అడిగిన ప్రశ్నకు స్పందించారు. ఎయిర్ ఇండియా

- తరువాయి 2లో..

## తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్..

### ఈ జిల్లాల్లో భారీ వర్షాలు

**అమరావతి జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం వల్ల తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. 2 రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం వల్ల తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో 2 రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురవనున్నాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగులు పడే ప్రమాదం కూడా ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.



**ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని..**

గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ప్రజలంతా కూడా

- తరువాయి 2లో..



### జగన్ ప్రతి విషయంలోనూ..

## ప్రజలను మోసగించారు..

- అల్లూరు జిల్లాలో పర్యటించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- జగన్ పర్యటనలో సింగయ్య మృతి ఘటనపై తీవ్ర ఆవేదన, బాధ్యత జగన్‌దేనని ఆరోపణ
- జగన్‌కు నిబంధనలు వర్తించవా అంటూ ప్రశ్నల వర్షం

**నెల్లూరు, జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం నాడు నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తన సోదరుడు, వైసీపీ

- తరువాయి 2లో..

## వైఎస్ జగన్‌పై మరో కేసు నమోదు

**అమరావతి జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై మరో పోలీసు కేసు నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు మిర్చి యార్డులో ఆయన జరిపిన పర్యటనకు సంబంధించి ఈ కేసు దాఖలైంది. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులో ఉండగా, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే ఫిబ్రవరి 19న మిర్చి రైతులను పరామర్శించేందుకు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, వైసీపీ నేతలు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా

- తరువాయి 2లో..

# సంపాదకీయం

## ఎప్పటికీ గుణపాఠమే!

**ఎమర్జెన్సీ యాభయ్యేళ్ల పూర్తిని గుర్తు చేసుకోవడా నికి రెండు బలమైన కార ణాలు. మొదటిది%-%స్వతంత్ర భారత చరిత్రలో ప్రజా స్వామ్యంపై తొలి అతి పెద్ద దాడి జరిగి యాభయ్యేళ్లు కావడం. రెండవది%-% ఎమర్జన్సీ విధించిన ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత అతి శక్తిమంతుడుగా, అంతకంటే బలిష్ఠుడుగా కీర్తనలందుకునే మోదీ ప్రస్తుత ప్రధానిగా ఉండడం.**

కాంగ్రెస్ విధానాలు, అంతర్గత వ్యవస్థ 1947%-%67 మధ్య బలహీనమవుతున్నాయి. ఎన్నిక లలో 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష కూటములు కాంగ్రెస్‌ను ఓడించాయి. పశ్చిమ బెంగాల్‌లో సీపీఎం వరుసగా ఏకైక పెద్దపార్టీగా రాగలిగింది. ఇంటాబయటా సవా ళ్లను ఎదుర్కొన్న ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయీ కరణ, రాజభరణాల రద్దు వంటి ప్రగతిశీల భంగిమలతో పాత నేతలను పక్కనపెట్టడం ప్రారంభించారు.

బంగ్లాదేశ్ యుద్ధ విజయం ఆమె ప్రతిష్ఠను తారస్థాయికి చేర్చింది. దీంతో 1971లో ఆమె మధ్యంతర ఎన్నికలకు వెళ్లి బెంగాల్‌లో తప్ప అంతటా అఖండ విజయం సాధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బెంగాల్‌నూ చేజిక్కించుకోవాలని 1972లో సైన్యం సహాయంతో ప్రత్యక్షంగా ఎన్నికల రిగ్గింగ్‌కు పాల్ప డినప్పుడే ఎమర్జెన్సీకి పునాది పడింది.

అధిక ధరలు, నిరుద్యోగం, అవినీతి పురాణాల వంటి కారణాలతో ప్రజల్లో నిరసనలు రాజుకున్నాయి. 1974 రైల్వే సమ్మె, బీహార్‌లో జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) ఉద్యమం కుదిపేశాయి. పాతకాంగ్రెస్, జనసంఘ్, ఆర్‌ఎస్‌ఎస్, సోషలిస్టులు కలసి జేపీ నాయకత్వంలో వేదికగా ఏర్పడితే సీపీఎం సమాంతరంగా ఉద్య మాలు చేస్తూ వచ్చింది.

సీపీఐ అప్పటికి ఇందిరతోనే ఉంది. ఈ సమయంలోనే అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ సిన్హా రాయ్‌బరేలీ నుంచి ఆమె ఎన్నిక చెల్లదని తీర్పునివ్వడం సంక్షోభాన్ని పరాకాష్ఠకు చేర్చి, 1975 జూన్ 25 అర్ధరాత్రి ఎమర్జెన్సీకి దారి తీసింది. అదే రాత్రిప్రతిపక్ష నేతల అరెస్టులూ జరిగిపోయాయి. అప్పుడు కర్నూలు ఉస్మానియా కాలేజీలో డిగ్రీ చదువుతున్నాను. అప్పటికే మిత్రుడూ, మాజీ ఎమ్మెల్యే గఫూర్‌తో సహా చాలామంది అరెస్టులు జరిగిపోయాయి. ఏదో పర్యటనకు వెళ్లిన నాన్న నర సింహయ్య అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రాథమిక హక్కులు సస్పెండ్ అయిపోయాయి. జూలై 21న పార్లమెంట్‌లో ఎమర్జెన్సీ ఆమోదానికై చట్ట బద్ధ తీర్మానం చర్చకు పెట్టినప్పుడు సీపీఎం నాయకుడు ఏకే గోపాలన్ నిప్పులు చెరిగారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో సహా అనేక రకాల ప్రతీప శక్తులనూ అతివాద దుస్సా హసికులనూ అణచివేసేందుకే ఎమర్జెన్సీ అనే అవా స్తవ కథనాలను తిరస్కరించారు. 'ఇందిరే ఇండియా' అంటూ నాటి కాంగ్రెస్ అధ్యక్షుడు బారువా చెలరేగి పోతున్నా... ఎమర్జెన్సీ బలహీనతే తప్ప బలం కాదన్నారు గోపాలన్.

జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్షునిగా నేను, మిత్రులు కలిసి విద్యాగోష్ఠి నిర్వహించాము. రాజకీయాలకు అవకాశం లేదు గనక ప్రజానాట్యమండలి పునరు ద్ధరణ కోసం విజయవాడలో జరిగిన సదస్సుకు వెళ్ళాను. 'అసత్యాల అరణ్యాల్లో/ అతిశ యాల అంధకారంలో/ వాస్త వాల కాంతి కిరణాలు సోకేందుకు/ కళారూ పాలే కాంతి దీపాలని' కవిత చదివి వినిపించాను.

కర్నూలు పోలీసులు ఏవో ఫిర్యాదులు వచ్చాయని సిటీ బస్సుల నుంచి విద్యా ర్థులను దించేసి ఇష్టానుసారం కొట్టేస్తున్నారని నిరసనగా సంతకాలు సేకరించి కలెక్టర్, ఎస్పీలను కలిసి ఆపు చేయించాం. అమ్మ లక్ష్మమ్మ మునిసిపల్ కార్మికుల్లో మహిళా సంఘంలో పని కొనసాగించింది. ఎంఎల్ గ్రూపులు, ఆరెస్సెస్‌లో ఉండే బంధు మిత్రులు ఆ దశలో కలసి వచ్చేవారు (ఆర్‌ఎస్‌ఎస్ అధినేత దేవరస్ కూడా ఇందిరాగాంధీకి మద్దతు నిస్తామంటూ లేఖ రాసిన వివరాలు తర్వాత బయ టకు వచ్చాయి). పాలకపక్షం ప్రజాస్వామ్యాన్ని వమ్ము చేస్తున్నప్పుడు దాన్ని కాపాడటం కీలకమనే సూత్రం అప్పుడు ప్రధానంగా పనిచేసింది. 'ప్రజా శక్తి' వారపత్రికగా అప్పట్లో నిర్వహించిన రాజకీయ పాత్ర అమోఘమైంది, ప్రభుత్వాన్ని పొగిడేందుకై వచ్చే కథనాలనే వ్యంగ్య శీర్షికలతో ఇచ్చేది. సెన్సా ర్‌కూ అందేది కాదు.

1977 మొదట్లో హఠాత్తుగా ఎన్నికల సందడి మొదలైంది. జనసంఘ్‌తో సహా చాలా ప్రతి పక్షాలు జనతా పార్టీగా ఏర్పడగా సీపీఎం, ప్రాంతీయ పార్టీలు బలపరిచాయి. నంద్యాలలో పోటీ చేసిన నీలం సంజీవరెడ్డికి మద్దతుగా సుందరయ్య గారి సభ ఏర్పాటైతే పదిహేను రోజులు అక్కడే ఉండి కారులో చుట్టుపక్కల పల్లెలన్నీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేశాను.

మొత్తం మీద ఇందిరా,సంజయ్‌లతో సహా కాంగ్రెస్ ఓడి, ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడింది. టెలిఫోన్ ఎక్స్ఛేంజిల దగ్గర బోర్డుపై ఫలితాలు ప్రకటిస్తుంటే ప్రజలు కేరింతలు కొట్టడం గుర్తుంది. ఎమర్జెన్సీ చివరలో ఉద్య మావసరాల రీత్యా మా నాన్న 'ప్రజాశక్తి'కి వెళ్లి ఫలితాల వరకూ పనిచేశారు. అనుకో కుండా 1977 జూలైలో నేను వెళ్లి చేరా.

జనతా హయాంలో 42వ రాజ్యాంగ సవరణ ఉపసంహరించ బడింది. సీపీఐ ఆత్మ విమర్శ చేసుకుని వామపక్ష ఐక్యతలో భాగస్వామి అయింది. అప్పటి పరిణామాలు, పార్టీల శక్తుల పాత్ర ఒక్క చోట చర్చించడం కష్టం గానీ నిరంకుశ పోకడలు ఎల్లకాలం సాగ వనేది కీలక పాఠం. ఇప్పుడు విశ్వగురు మోదీ పాలన 'అప్రకటిత ఎమర్జన్సీ'లా ఉందనే మాట తరచూ వింటుంటాం కానీ అదీ పాక్షిక సత్యమే. ఎమర్జెన్సీ తీవ్రమైన తాత్కాలిక అపశ్రుతి లాటిదైతే... ఇది వ్యవస్థీకృత మైన ఏకపక్ష ధోరణి, హిందూత్వ మత రాజకీయం, కార్పొరేట్ శక్తుల కలయికకు తోడు అంతర్జాతీయంగానూ ద్రవ్యపెట్టుబడి ప్రాబల్యం, మిత వాద జాతి దురభిమాన శక్తుల పెరుగుదల నేపథ్యం. అందుకే ఇప్పుడు మరింత అప్రమత్తత అవసరం, ఎమర్జెన్సీని ఓడించిన విశ్వాసం ఎప్పటికీ స్ఫూర్తి.

## నేడు శుభాన్ష శుక్లా అంతరిక్ష యాత్ర

ం ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి మోసుకెళ్లనుంది. భూమి నుంచి బయలుదేరిన 28 గంటల తర్వాత వ్యోమనౌక.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అటాచ్ అవుతుంది. శు భాంశు శుక్లా బృందం అక్కడే 14 రోజుల పాటు బస చేసి అనేక ప్రయోగాలు నిర్వహించనుంది.

## మళ్లీ క్షిపణుల మోత!

చేసింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ చర్యకు గట్టిగా బదులిస్తామని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఇజ్రాయెల్ సైనిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్దిసేపటికే ఇరాన్ నుంచి రెండు బాలిస్టిక్ క్షిపణులు ఇజ్రాయెల్ గగనతలంలోకి దూసుకువచ్చాయి. ఈ నేపథ్యంలో ఉత్తర ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక సైరన్‌లు మోగించారు. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని అధికారులు సూచనలు జారీ చేశారు. ఈ ఘటనపై ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇరాన్‌పై కఠినంగా స్పందించాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్)కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. టెహ్రాన్‌లోని అత్యంత కీలకమైన ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేయాలని స్పష్టం చేసినట్లు కాట్జ్ తెలిపారు. కాల్పుల విరమణకు అంగీకరించినప్పటికీ, ఇరాన్ నుంచి సైనిక ముప్పు పొంచి ఉందని ఇజ్రాయెల్ రక్షణ శాఖ అధికారి ఒకరు ఈ దాడులకు ముందే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తమ వైమానిక దళాన్ని, సైన్యాన్ని పూర్తి అప్రమత్తంగా ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. అంతకుముందు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరనుందని తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ తర్వాత ఇరాన్ దీనిపై స్పందించిన తీరు కొంత గందరగోళానికి దారితీసింది. తాము ఇంకా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోలేదని చెబుతూనే, సైనిక చర్యలు ముగిశాయనే సంకేతాలు ఇచ్చింది. ఈ ప్రకటనల అనంతరం ఇరుదేశాల మధ్య దాడులు చోటుచేసుకున్నాయి. ఆ తర్వాత కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని ఇరాన్ అధికారికంగా ప్రకటించగా, ట్రంప్ ప్రతిపాదించిన ఒప్పందాన్ని తాము కూడా అంగీకరించినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. అయితే, ఈ ఒప్పందం కొన్ని గంటలకే నీరుగారిపోవడం గమనార్హం.

## షాకిచ్చిన రైల్వే..

ఏసీ తరగతుల్లో ప్రయాణానికి కిలోమీటర్‌కు రెండు పైసల చొప్పున ఛార్జీలు పెంచనున్నారు. అయితే, సబర్బన్ టికెట్ల ధరల్లో ఎలాంటి మార్పు ఉండదని రైల్వే శాఖ స్పష్టం చేసింది. అలాగే, 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సెకండ్ క్లాస్ టికెట్ల ధరల్లో కూడా ఎటువంటి పెంపు ఉండదు. 500 కిలోమీటర్లకు మించిన దూరాలకు మాత్రం సెకండ్ క్లాస్ ప్రయాణంలో కిలోమీటర్‌కు అర పైసా చొప్పున ఛార్జీ పెరగనుంది. నెలవారీ సీజన్ టికెట్ల (ఎంఎస్‌టీ) ధరల్లో కూడా ఎటువంటి పెంపు లేదని రైల్వే శాఖ తెలిపింది. ఈ కొత్త ఛార్జీల విధానం జూలై 1 నుంచి అమలులోకి వస్తుంది.

**తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి**

మరో కీలక మార్పుగా, తత్కాల్ పథకం ద్వారా టికెట్లు బుక్ చేసుకునే ప్రయాణికులకు ఆధార్ ప్రామాణీకరణను భారతీయ రైల్వే తప్పనిసరి చేసింది. ఈ నిబంధన కూడా జూలై 1, 2025 నుంచి అమల్లోకి రానుంది. "తత్కాల్ పథకం ప్రయోజనాలు సాధారణ ప్రయాణికులకు అందేలా చూడటానికే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని రైల్వే మంత్రిత్వ శాఖ జూన్ 10, 2025న జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది. దీని ప్రకారం, ప్రయాణికులు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా తత్కాల్ టికెట్లను బుక్ చేసుకోవాలంటే తప్పనిసరిగా ఆధార్‌తో అనుసంధానమై ఉండాలి.

**ఓటీపీ విధానం, ఏజెంట్లపై ఆంక్షలు**

ఇంతేకాకుండా, జూలై 15 నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్ సమయంలో ప్రయాణికులు ఆధార్ ఆధారిత ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) ద్వారా అదనపు ధృవీకరణ పూర్తి చేయాల్సి ఉంటుందని రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం, భారతీయ రైల్వే అధీకృత బుకింగ్ ఏజెంట్లపై కూడా తత్కాల్ టికెట్ బుకింగ్‌లో కొన్ని పరిమితులు విధించారు. ఏసీ క్లాస్ బుకింగ్‌ల కోసం ఉదయం 10:00 నుంచి 10:30 గంటల వరకు, నాన్-ఏసీ క్లాస్ బుకింగ్‌ల కోసం ఉదయం 11:00 నుంచి 11:30 గంటల వరకు మొదటి రోజు తత్కాల్ టికెట్లను బుక్ చేయకుండా ఏజెంట్లను నిరోధించారు. ఈ మార్పులకు అనుగుణంగా అవసరమైన సాంకేతిక మార్పులు చేయాలని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (క్రిస్) మరియు ఐఆర్‌సీటీసీలను రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ మార్పుల వివరాలను అన్ని జోనల్ రైల్వే విభాగాలకు తెలియజేయాలని కూడా సూచించింది. తత్కాల్ రిజర్వేషన్ ప్రక్రియను ప్రయాణికులకు మరింత క్రమబద్ధీకరించడమే ఈ చర్యల లక్ష్యమని రైల్వే వర్గాలు తెలిపాయి.

## ముగిసిన ఏపీ క్యాబినెట్..

తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా.. 7వ ఎస్ఐపీబీ సమావేశంలో అమోదం తెలిపిన 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.28,546 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఈ సమావేశంలో వైజాగ్ లో ఏర్పాటు చేయనున్న కాగ్నిజెంట్ కు సంబంధించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా కాగ్నిజెంట్‌కు 22.19 ఎకరాల భూమిని ఎకరా 99పైసలకు కేటాయించే ప్రతిపాదనను ఆమోదించింది. రూ.1582.98 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న కాగ్నిజెంట్ 8వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని మంత్రి వర్గం వివరించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలోని 1450 ఎకరాల్లో మౌలిక వసతులు కల్పనకు 1052 కోట్లతో టెండర్ పిలవడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీడ్ యాక్సెస్ రోడ్ ను నేషనల్ హైవే %-% 16 కు కలిపేందుకు 682 కోట్లతో టెండర్లు పిలిచెందుకు క్యాబినెట్ ఆమోదించింది. 49వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వం భూములు 2019కు ముందు ఆరేళ్లు అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్ట పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. రాజధాని అమరావతిలో పరిపాలనా భవన నిర్మాణాలకు టెండర్లు దక్కించుకున్న సంస్థలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.882.47 కోట్లతో జీఏడీ టవర్, రూ.1487.11 కోట్లతో హెచ్ఓడీ కార్యాలయాలు, రూ.1303.85కోట్లతో ఇతర పరిపాలనా భవనాల నిర్మాణానికి టెండర్లు దక్కించుకున్న సంస్థలకు క్యాబినెట్ అనుమతులు మంజూరు చేసింది. అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ సాయికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం కల్పించే అంశంపై మంత్రివర్గంలో చర్చ సాగింది. కుప్పం నియోజకవర్గంలో నీటి వనరులకు సంబంధించి 51 పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎంచంద్రబాబు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే ప్రవేశించి కొంటున్నామని స్పష్ట చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు మనం మార్కెట్‌లో ప్రవేశించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

**బనకచర్ల పై ప్రత్యేక చర్చ**

ఇక మంత్రి వర్గ సమావేశంలో పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ప్రత్యేక చర్చ సాగింది. ఈ విషయమై చంద్రబాబు మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని చంద్రబాబు మంత్రులు, ఇతర నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలను మాత్రమే వాడుకోనున్నట్లు ఆయన వివరించారు. ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ వాటిల్లే అవకాశం లేదని తేల్చి చెప్పారు. వరద జలాలను మాత్రమే ఏపీ వాడుకుంటుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా పోతున్న 3వేల టీఎంసీలను మాత్రమే వాడుకుంటున్నామని చెప్పారు. వరద జలాలను తెలంగాణ కూడా వాడుకోవచ్చని ఏపీకి అభ్యంతరం లేదని సీఎం చంద్రబాబు తేల్చిచెప్పారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. "తెలంగాణలో అనుమతులు లేకుండా అనేక ప్రాజెక్టులు నిర్మించారని, వాటికి ఏపీ ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఏపీ నేతలంతా మాట్లాడాలని కోరారు. కేవలం రాజకీయాల కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది." అని చంద్రబాబు కోరారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎంచంద్రబాబు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే ప్రవేశించి కొంటున్నామని స్పష్ట చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు మనం మార్కెట్‌లో ప్రవేశించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

**అమరావతికి రెండో విడత భూసేకరణకు ఆమోదం..**

రాజధాని అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, 44,000 ఎకరాల భూసేకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ భూముల్లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా భూములు ఇచ్చే రైతులకు మెరుగైన ప్యాకేజీ అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

**పేదల సంక్షేమం కోసం పథకాలు..**

పేదల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రూ.5,000 పింఛన్, రుణమాఫీ, ఉచిత వైద్య సేవలు, ఉచిత విద్యా సేవలు వంటి పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపింది. ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరేలా ఈ పథకాలను రూపొందించినట్లు పేర్కొంది.

**అమరావతిలో అభివృద్ధి ప్రాజెక్టులకు వేగం..**

జీఏడీ టవర్స్, హెచ్వోడీ టవర్స్ నిర్మాణానికి బిడ్డింగ్ పొందిన కాంట్రాక్టర్లకు పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. సీఆర్డీఏలో 40 టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేశారు. అమరావతిలో లా యూనివర్సిటీకి 55 ఎకరాలను కేటాయించి, 60 సంవత్సరాల పాటు లీజ్‌కు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

**ఆర్థిక, విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్..**

రాష్ట్రంలో ఆరోగ్య, విద్య, ఆర్థిక రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం కొత్తగా 7 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే భవన నిర్మాణ అనుమతుల నిబంధనల్లో సరళీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**విశాఖలో కాగ్నిజెంట్‌కు భూమి కేటాయింపు..**

విశాఖపట్నంలో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్‌కు భూమి కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. ఒక ఎకరా భూమిని కేవలం 99 పైసలకే ఇవ్వనున్నారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రోత్సాహక మండలి (%ూ్ఖూదీ%) ప్రతిపాదించిన 28,546 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**క్రీడాకారుడికి గౌరవ ఉద్యోగం..**

అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ సాయికి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. క్రీడాకారుల సేవలకు గౌరవం తెలిపే దిశగా ఈ నిర్ణయం ప్రశంసనీయమైంది.

**ఎనర్జీ, విద్యుత్ ప్రాజెక్టులకు ఆమోదం..**

నెల్లూరులో సెబ్ కార్ప్‌కు ఐదు ఎకరాల భూమిని కేటాయించారు. శ్రీకాకుళంలో ఎస్ఏపీఎల్ పైపులైన్ ప్రాజెక్టు కోసం స్థలాన్ని కేటాయించారు. గండికోటలో ఓబెరాయ్ రిసార్ట్స్ నిర్మాణానికి 50 ఎకరాల భూమి ఇవ్వనున్నారు. అదానీ గ్రూప్‌కు సంబంధించిన ప్రాజెక్టుల సామర్థ్యం పెంపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మద్దెల చెరువులో 83 మెగావాట్ల హైడ్రో ప్రాజెక్టుకు, కడప కొండాపురంలోని కొప్పోలు పవర్ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరయ్యాయి.

**చెక్‌డ్యామ్‌లు, నీటి నిర్వహణకు చర్యలు..**

పాలార్ నదిపై 17 కొత్త చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ.53.55 కోట్లు మంజూరు చేశారు. ఇప్పటికే ఉన్న నాలుగు చెక్‌డ్యామ్‌ల మరమ్మత్తులకు రూ.10.24 కోట్లు విడుదల చేయనున్నారు.

**పోలవరం పై కేబినెట్ స్పష్టత..**

పోలవరం-బనకచర్ల పైపులైన్ అంశంపై తెలంగాణ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై కేబినెట్ చర్చించింది. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని వినియోగించుకునేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొంది. అవసరమైతే తెలంగాణ ముఖ్యమంత్రితో చర్చిస్తామని తెలిపింది.

**అంగన్‌వాడీ వ్యవస్థలో ప్రగతికి చర్యలు..**

రాష్ట్రంలోని 6,492 మినీ అంగన్‌వాడీలను ప్రధాన కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయనున్నారు. అలాగే 4,657 కొత్త అయాల నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని కూడా నిర్ణయించబడ్డది. ఈ విధంగా, రాష్ట్రంలోని మౌలిక వసతులు, పేదల సంక్షేమం, విద్యా, వైద్య, సాగు, పరిశ్రమలు, క్రీడల అభివృద్ధికి సంబంధించిన విభిన్న రంగాలలో కేబినెట్ అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది.

## రైతు భరోసా విజయోత్సవం..

చేస్తామని ప్రకటించారు. సోమవారం వరకు 15 ఎకరాలలోపు భూములకు సంబంధించి 67 లక్షల వెయ్యి మంది రైతులకు రూ.8 వేల 284 కోట్ల రూపాయలు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సచివాలయ ప్రాంగణంలో రైతు నేస్తం విజయోత్సవ సభ జరుగుతోంది.. సీఎం రేవంత్ రెడ్డి సభ నుద్దేశించి ప్రసంగిస్తున్నారు.

## బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది

విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోంది. ఈ దర్యాప్తులో కీలకమైన బ్లాక్‌బాక్స్ ప్రమాదంలో దెబ్బతిన్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అందులోని డేటాను విశ్లేషించేందుకు బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపుతున్నట్లు ప్రచారం జరిగింది. కాగా, ఈనెల 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ %ూ×%-171 విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై ఉప్పకూలిన విషయం తెలిసిందే. విమానం కూలిన వెంటనే దాదాపు 1000 డిగ్రీల ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో 270 మంది వరకూ ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ప్రమాదం జరిగిన దాదాపు 27 గంటల తర్వాత ఈ బ్లాక్‌బాక్సును విమానం కూలిన బిల్డింగ్‌పై గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు ఈ బ్లాక్ బాక్స్ చాలా కీలకం. అయితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నట్లు వార్తలు వచ్చాయి. దాన్ని విశ్లేషించేందుకు విదేశాలకు పంపుతున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. సాధారణంగా విమానం తోక భాగంలో బ్లాక్‌బాక్స్‌ను అమర్చుతారు. ప్రమాదాల్లో పేలుడు ద్వారా ఉత్పన్నమయ్యే మంటల తట్టుకునేలా, 1100 డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద గంటపాటు ఉన్నా ధ్వంసం కాకుండా వీటిని రూపొందిస్తారు. ప్రమాదానికి గల కారణం, ప్రమాదానికి ముందు ఏం జరిగింది.. తదితర సమాచారం అంతా ఈ బ్లాక్ బాక్సులో నిక్షిప్తమై ఉంటుంది. ఈ సమాచారం ద్వారా ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తారు. భవిష్యత్తు ప్రమాదాలను నిరోధించడానికి కూడా ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే, ఎయిర్ ఇండియా విమానం కూలని అనంతరం 1000 డిగ్రీల ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదం ధాటికి బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

## తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్.. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు

అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. తెలంగాణలోని వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే హైదరాబాద్‌లో వాతావరణమంతా మారిపోయింది. మొత్తం మేఘాలు ఆకాశాన్ని కమ్మేశాయి. మరికొన్ని గంటల్లో భారీగా వర్షాలు కురవనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అమీన్ పూర్, బీరంగూడ, మియాపూర్, చందానగర్, కూకట్ పల్లి, ప్రగతి నగర్, కుత్బుల్లాపూర్, అల్వార్ వంటి కొన్ని ఏరియాల్లో వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## జగన్ ప్రతి విషయంలోనూ.. ప్రజలను మోసగించారు..

అధ్యక్షుడు జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రతి విషయంలోనూ జగన్ ప్రజలను వంచించారని, అధికారం చేతిలో ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లని ఆయన, ఇప్పుడు ఓటమి తర్వాత జన సమీకరణ పేరుతో బల ప్రదర్శనలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు. మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషాద ఘటనపై షర్మిల స్పందించారు. జగన్ కారు సైడ్ బోర్డుపై నిలబడి ప్రయాణించడం మొదటి తప్పని, ఆయన షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోను ఫేక్ అని ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. జగన్ తీరును తూర్పారబడుతూ షర్మిల, "జగన్‌కు ఏ నిబంధనలు, ఆంక్షలు వర్తించవా? మూడు వాహనాలకు అనుమతి ఉంటే, ఏకంగా ముప్పై వాహనాలతో వెళుతున్నారు. కార్ల కింద అమాయకులను నలిపేస్తూ, మానవత్వం గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?" అని తీవ్రంగా ప్రశ్నించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై సమాధానం చెప్పే ధైర్యం కూడా జగన్‌కు లేదని ఆమె దుయ్యబట్టారు. "రుషికొండలను ఎందుకు బోడిగా మార్చారు? మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి, మద్యం కుంభకోణానికి ఎందుకు పాల్పడ్డారు?" అంటూ జగన్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి నిలబెట్టాల్సిన అవసరం ఉందని భావించే అధిష్ఠానం తనను ఇక్కడికి పంపిందని షర్మిల తెలిపారు. తనకు, జగన్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాలు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలతో పోలిస్తే చాలా చిన్నవని ఆమె అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే తమ మధ్య విభేదాలు తలెత్తాయని ఆమె వెల్లడించారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడగలిగే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## వైఎస్ జగన్‌పై మరో కేసు నమోదు

యార్డుకు వచ్చి హడావుడి చేశారని ఆరోపణలున్నాయి. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ ప్రాంగణమైన మిర్చి యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో జగన్‌తో పాటు మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ ఇప్పటికే సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. పోలీసులు పిలిచినప్పుడు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో సూచించారు. కాగా, పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలోనూ జగన్‌పై కేసు నమోదైన విషయం విదితమే. తాజాగా గుంటూరు మిర్చి యార్డు ఘటనతో ఆయనపై మరో కేసు నమోదైనట్లయింది.

# భారత్‌కు శాంతి విలువ



**గౌతమ్ అదానీ**

**ఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సాయుధ దళాల పోరాటాన్ని ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ కీర్తించారు. మంగళవారం అదానీ గ్రూప్ 33వ వార్షిక సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడారు. ఈసందర్భంగా భారత్‌కు శాంతి విలువ ఏంటో తెలుసని ఆయన పేర్కొన్నారు.**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను మన దళాలు నేలమట్టం చేశాయి. దీనిపై అదానీ మాట్లాడుతూ.. ' భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాలు అత్యంత ధైర్యసాహసాలు కనబరిచాయి. పేరు, ప్రతిష్టలు, పతకాల కోసం కాకుండా విధి నిర్వహణలో భాగంగా పనిచేశారు. శాంతి ఉచితంగా రాదని, సంపాదించుకోవాలని వారి ధైర్యం మనకు గుర్తుచేసింది. శాంతి విలువ ఏంటో భారత్‌కు తెలుసు. అలా అని ఎవరైనా మనకు హాని కలిగించాలని చూస్తే.. వారి భాషలో ఎలా స్పందించాలో కూడా మనకు బాగా తెలుసు' అని అదానీ పేర్కొన్నారు.

ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్‌లో అదానీ డిఫెన్స్ డ్రోన్లు కూడా భాగమయ్యాయని ఆయన తెలిపారు. అందులో తాము విజయం సాధించామన్నారు. తమ యాంటీ డ్రోన్ వ్యవస్థలు మన దళాలను, పౌరులను రక్షించడంలో సహాయపడ్డాయని వెల్లడించారు. ఇక, ఈసందర్భంగా ఆయన ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం గురించి కూడా మాట్లాడారు. ఆ ఘటనలో మరణించిన వారికి ఆయన సంతాపం వ్యక్తం చేశారు.

# భాజపాలో చేరడానికి అవి సంకేతాలు కావు



**శశిథరూర్**

**ఢిల్లీ : మోదీ సర్కారు అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్. తాజాగా మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాలపై ప్రశంసలు కురిపిస్తూ ఆయన ఓ ఆంగ్ల పత్రికలో రాసిన వ్యాసం చర్చనీయాంశమైంది. ఈక్రమంలో ఆయన భాజపాలో చేరడం ఖాయమనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ ఊహాగానాలపై తాజాగా థరూర్ స్పందించారు.**

'ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వివరించిన వ్యాసం అది. అన్ని పార్టీల ఐక్యతను అది చెబుతోంది. ఇతర దేశాలతో సంబంధాలు బలపరుచుకోవడంలో ప్రధాని మోదీ శక్తి, చైతన్యం ప్రదర్శించారని నేను చెప్పా. ఇది భాజపా లేక కాంగ్రెస్ విదేశాంగ విధానాలకు సంబంధించింది కాదు. ఇది భారత విదేశాంగ విధానం గురించి మాత్రమే. నేను 11 ఏళ్ల క్రితం పార్లమెంటు విదేశాంగ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం పేర్కొన్నా. నేను ఇలా మాట్లాడటం భాజపాలో చేరడానికి సంకేతం కాదు. ఇది జాతీయ ఐక్యతకు సంబంధించింది' అని ఆయన పేర్కొన్నారు.

శశిథరూర్ రాసిన వ్యాసాన్ని ప్రధాని కార్యాలయం సోమవారం ఎక్స్‌లో పోస్టు చేసింది. అందులో ప్రపంచవ్యాప్తంగా దేశం ఒంటరిగా ఉందంటూ మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు విరుద్ధంగా ఆయన పేర్కొనడం గమనార్హం. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత జరిగిన దౌత్యపరమైన కృషి జాతీయ సంకల్పం, ప్రభావవంతమైన వ్యక్తీకరణకు రుజువుగా పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలు, ఆపరేషన్ సిందూర్‌తో భారత్ దృఢమైన ప్రతిస్పందనను చాటిచెప్పిందని తెలిపారు. ఇది మన విదేశాంగ విధానానికి కీలక ఘట్టాన్ని అందించిందని వ్యాఖ్యానించారు.

# థాంక్యూ ట్రంప్..
# కాల్పుల విరమణను అంగీకరిస్తున్నాం



**నెతన్యాహు కీలక ప్రకటన**

**ఢిల్లీ : పశ్చిమాసియాలో యుద్ధం చల్లారినట్లే కన్పిస్తోంది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు దేశాలు అంగీకరించాయి. ఇప్పటికే టెహ్రాన్ కాల్పుల విరమణను మొదలుపెట్టగా.. సీజ్‌ఫైర్‌ను తామూ అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ నుంచి అణుముప్పు తొలగిపోయిందని నెతన్యాహు అందులో పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలియజేశారు.**

"ఆపరేషన్ రైజింగ్ లయన్ అన్ని లక్ష్యాలను ఇజ్రాయెల్ సాధించింది. ప్రత్యర్థి (ఇరాన్) నుంచి పొంచి ఉన్న రెండు ప్రధాన ముప్పులను (అణు, బాలిస్టిక్ క్షిపణులు) తొలగించాం. ఆపరేషన్‌లో భాగంగా టెహ్రాన్ గగనతలాన్ని ఐడీఎఫ్ పూర్తిగా తమ అధీనంలోకి తీసుకోగలిగింది. ఆ దేశ మిలిటరీ నాయకత్వాన్ని తీవ్రంగా దెబ్బకొట్టింది. ఇరాన్ ప్రభుత్వానికి చెందిన డజన్ల కొద్దీ ప్రాంతాలను ధ్వంసం చేసింది. మరో సీనియర్ అణు శాస్త్రవేత్తను కూడా హతమార్చింది. టెహ్రాన్ గుండెను ముక్కలు చేసింది" అని ఇజ్రాయెల్ పీఎంఓ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది.

"ఇజ్రాయెల్‌కు రక్షణపరంగా సహకారం అందించడమే గాక.. రణరంగంలోకి స్వయంగా అడుగుపెట్టి ఇరాన్ నుంచి పొంచి ఉన్న అణు ముప్పును తొలగించడంలో సాయం చేసిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. లక్ష్యాలు నెరవేరడంతో పాటు ట్రంప్ చేసిన సమన్వయంతో ద్వైపాక్షిక కాల్పుల విరమణ ఒప్పందం ప్రతిపాదనను మేం పూర్తిగా అంగీకరిస్తున్నాం" అని నెతన్యాహు ప్రభుత్వం వెల్లడించింది. అయితే, ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ప్రతిచర్య మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్‌ను హెచ్చరించింది.

ఇజ్రాయెల్, ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ట్రంప్ తొలుత పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తొలుత టెహ్రాన్ కాల్పుల విరమణ పాటిస్తుందని, ఆ తర్వాత ఇజ్రాయెల్ మొదలుపెడుతుందని ఆయన పేర్కొన్నారు. దీంతో యుద్ధానికి ముగింపు లభిస్తుందని తెలిపారు. ఈ ప్రకటన తర్వాత కూడా ఇరుదేశాల మధ్య దాడులు జరిగాయి. ట్రంప్ పోస్ట్ చేసిన ఆరు గంటల తర్వాత.. కాల్పుల విరమణను మొదలుపెట్టినట్లు టెహ్రాన్ ప్రకటించింది. ఈ క్రమంలోనే తాజాగా నెతన్యాహు కూడా దీన్ని అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు.

# రైల్వే టికెట్ ఛార్జీల పెంపు..
# జులై 1 నుంచి అమల్లోకి!




**ఢిల్లీ : ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం.**

సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథంటికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదే రోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# అనకాపల్లి జిల్లాలో విషవాయువు ప్రమాదం
# సుమోటోగా తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సీ

**విశాఖపట్నం జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**అనకాపల్లి జిల్లాలో ఔషధ కంపెనీ వ్యర్థ శుద్ధి కేంద్రంలో విష వాయువు ప్రమాదంపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) స్పందించింది. ఇద్దరు కార్మికులు మృతిచెందిన విషయాన్ని సుమోటోగా స్వీకరించింది. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అనకాపల్లి ఎస్పీకి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. గాయపడిన కార్మికుడి ఆరోగ్యస్థితి, మృతుల కుటుంబాలకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించారో చెప్పాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ సూచించింది.




# బడి పిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన
# వైకాపా మాజీ ఎమ్మెల్యే.. మంత్రి లోకేశ్ ఆగ్రహం

**అమరావతి జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



వైకాపాకు చెందిన పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే బడి పిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం తిరిగి వస్తుండగా ప్రమాదంలో బడి పిల్లలు గాయపడ్డారని, వారిలో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉందని శ్యామ్ అనే వ్యక్తి 'ఎక్స్' ద్వారా మంత్రి లోకేశ్ దృష్టికి తెచ్చారు. ఎంఈవో, హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని కోరారు. శ్యామ్ ఫిర్యాదుపై మంత్రి స్పందించారు. "ఇది చాలా దారుణం, నేరం. అత్యవసరంగా విచారించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించా. గాయపడిన పిల్లలు, తల్లిదండ్రులకు మెరుగైన చికిత్స అందిస్తాం. పాఠశాలల్లో దురదృష్టకరమైన ఈ జోక్యం రాజకీయ పార్టీల నేతలు, అధికారులకు హెచ్చరిక కావాలి. ఏ రాజకీయ పార్టీ అయినా దయచేసి మీ స్వప్రయోజనాల కోసం పాఠశాలల జోలికి పోవద్దు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు. బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తాం" అని మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు.

# నక్కపల్లిలో భారీగా గంజాయి పట్టివేత

**నక్కపల్లి జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో జాతీయ రహదారిపై వెదుళ్లపాలెం వద్ద పోలీసులు మంగళవారం పెద్దఎత్తున గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దిల్లీకి చెందిన ఇద్దరు వ్యక్తులు రెండు కార్లలో అనకాపల్లి నుంచి 369 కేజీల గంజాయితో డిల్లీకి బయలుదేరారు. విశ్వసనీయ సమాచారంతో సీఐ కె.కుమారస్వామి, ఎస్సై సన్నిబాబు సిబ్బందితో జాతీయ రహదారిపై వాహన తనిఖీ చేపట్టారు. ఈక్రమంలో అనుమానాస్పదంగా ఉన్న రెండు కార్లను ఆపేందుకు ప్రయత్నించగా వారు తప్పించుకునే క్రమంలో ఇతర వాహనాలను ఢీకొట్టి ఆగిపోయారు. డ్రైవర్ పరారీ కాగా, మరొకరు పట్టుబడ్డాడు. కార్లతో పాటు గంజాయి స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.








## ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థినులకు ఘన సన్మానం.



**రావులపాలెం, జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రావులపాలెం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 2025 పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులు ఘనంగా సన్మానితులయ్యారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.మండలంలో ప్రథమ ర్యాంకు సాధించిన వాసంశెట్టి టింపు సాయి ఇంద్రశ్రీకి సంస్థ సభ్యుడు నందం రాజా రమేష్ రూ.10,000 విలువైన చెక్కు, మెమెంటో అందజేశారు. ద్వితీయ ర్యాంకు సాధించిన కోలపల్లి యశస్విని నాగశ్రీకి సంస్థ సభ్యురాలు కొండల పార్వతి రూ.5,000 చెక్కుతో పాటు మెమెంటో అందించగా, తృతీయ ర్యాంకు గెలుచుకున్న అత్తిలి పూజితకు కొవ్వూరి ప్రశాంతి రూ.5,000 నగదు, మెమెంటోను అందించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల చైర్మన్లు కోట సోమేశ్వరరావు, నందం సత్యనారాయణ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే కాక, వారు మరింత ఉన్నత లక్ష్యాల సాధన వైపు దూసుకెళ్లేందుకు దోహదపడతాయి అని వారు పేర్కొన్నారు.

## ట్రిపుల్ ఐటికి ఐదుగురు విద్యార్థులు ఎంపిక



**కాట్రేనికోన ,జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** కాట్రేనికోన మండలం నుండి ట్రిపుల్ ఐటీ కి ఐదుగురు విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం. వెంకటరమణ తెలిపారు. గచ్చకాయల పోర హై స్కూల్ నుండి కాలాడి మైతిలి, కొప్పాడి నందిని ప్రియ, కందికుప్ప హైస్కూల్ నుండి బడుగు శ్రీరక్షిత, కాట్రేనికోన హైస్కూల్ నుండి గుబ్బల రేవతి, దొంతికుర్రు హైస్కూల్ నుండి డి.ఎం.వి సతీష్ ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు ఆయన తెలిపారు.ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ వెంకటరమణ, విద్యార్థుల తల్లితండ్రులు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

## జర్నలిస్ట్ లోవరాజును పరామర్శించిన టౌన్ సీఐ శేఖర్ బాబు.



**రావులపాలెం: జూన్ 24,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)** విధి నిర్వహణలో పోలీసులు కఠినంగా మాత్రమే కాక, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే హృదయాన్ని కూడా కలిగి ఉన్నారనే విషయం మరోసారి రుజువైంది. రావులపాలెం టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ బాబు ఇందుకు ఉదాహరణగా నిలిచారు.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, మూడు సర్జరీలు జరిగిన జర్నలిస్ట్ ఆకుల లోవరాజు నడవలేని స్థితిలో ఉన్నారు. ఇలాంటి సమయంలో ఆయనను కలిసి శేఖర్ బాబు పరామర్శించి, మానసిక ధైర్యం కల్పించారు. నీ వెంట మేమున్నాం అంటూ మనోధైర్యాన్ని నింపారు. శేఖర్ బాబుతో పాటు కొందరు స్థానిక పాత్రికేయులు కూడా లోవరాజును పరామర్శించారు

## కొత్తపేట సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించిన జిల్లా న్యాయమూర్తి.



**కొత్తపేట, జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి) :** రాజమహేంద్రవరం డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.లక్ష్మి మంగళవారం కొత్తపేట సబ్ జైల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. తనిఖీల సందర్భంగా జైలు లోపలి పరిస్థితులు, ఖైదీల ఆహార వసతులు, వంటశాల, బాత్రూముల పరిశుభ్రతను పరిశీలించారు. ఖైదీలకు లీగలైడ్ సేవల ద్వారా న్యాయవాదుల నియామకంపై అధికారులతో చర్చించారు.జైలు సూపరిండెంట్ నుంచి వివరణలు తెలుసుకున్నారు. ఈ సందర్శనలో ప్యానల్ లాయర్ టి.ఎస్.ఎస్. మోహన్, పి.ఎల్.వి. రేలంగి ఆంజనేయులు పాల్గొన్నారు.

# రూ.17,994 కోట్లతో వార్షిక బడ్జెట్

### - జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ - కలెక్టరేట్ లో డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమావేశాలు








**అమలాపురం, జూన్ 24, (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.17,994 కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ 3,706 కోట్లు అదనంగా ప్రతిపాదించినట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. అమలాపురం కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ (డి.సి.సి), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డి.ఎల్.ఆర్.సి) సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి గేదెలు, ఆవులు పెంపకం కోసం బ్యాంకర్లు సమన్వయంతో రుణాలు సమృద్ధిగా అందించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల డిపాజిట్ నిధులు వారి ఆర్థిక అవసరాలకు వినియోగించుకునేందుకు బ్యాంకర్లు అవకాశం కల్పించాలని సూచించారు. టిడ్కో రుణాలు మూడు ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో అందించాలని సూచించారు. సిడ్బి ద్వారా స్వయం ఉపాధి కోసం ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు రుణాల కల్పన చేయాలన్నారు. బ్యాంకర్ల సమావేశాలకు ప్రభుత్వ పథకాల అమలు తీరుపై పూర్తి అవగాహన ఉన్న బ్యాంకు అధికారులు మాత్రమే హాజరయ్యేలా ప్రాంతీయ మేనేజర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఫలవంతమైన సమీక్షల ద్వారా అర్హులందరికీ రుణాల కల్పన, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందిస్తూ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఆయన సూచించారు. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్య రంగానికి రూ.15,472 కోట్లు, మిగిలిన రంగాలకు రూ 2,523 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రుణ ప్రతిపాదనలు బ్యా%శీ%కుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త లక్ష్య సాధనలో కీలక భాగ స్వాములు కావాలన్నారు .వినియోగదారుడిని ఉత్పత్తిదారునిగా చేసే పీఎం సూర్యఘర్ పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రజా సంక్షేమం, ఆర్థిక ప్రగతి సమగాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 17,994 కోట్ల వార్షిక ప్రణాళిక లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు బ్యాంకులు కృషిచేయాలన్నారు.జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ గత ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో వివిధ బ్యాంకుల పాత్ర, బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన కీలక సూచికల్లో ప్రగతి, ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంక్ లింకేజ్ రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2025-26 ఆర్థిక సంవ త్సరానికి వ్యవసాయ రంగానికి రూ.11,934 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.2,871 కోట్లు రుణ లక్ష్యాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. గతంలో కంటే ప్రణాళిక లక్ష్యాల సాధనలో బ్యాంకులు మంచి ప్రగతి కనబరచాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ గతంలో మాదిరిగా బ్యాంకులు మరింత కీలకంగా వ్యవహరించి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్, ప్రధానమంత్రి ముద్ర యోజన స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, పీఎం విశ్వకర్మ యోజన తదితర పథకాల ద్వారా చివరి మైలురాయి వరకు లబ్ధిని చేకూర్చేలా బ్యాంకులు మద్దతు అందించాలని సూచించారు. ఏపీ టిడ్కో ప్రత్యేకంగా దృష్టి సారించి లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయూతనందించాలన్నారు. ముఖ్య మంత్రి ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాలు నెరవేరాలంటే బ్యాంకుల మద్ధతు చాలా ముఖ్యమన్నారు.రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ రూ 14.60 లక్షల డ్వాక్రా నిధుల దుర్వినియోగంపై ఆరా తీసారు. దీనిపై సంబంధిత ఎస్.బి.ఐ అధికారులు సమాధానం ఇస్తూ 16 మంది డ్వాక్రా సంఘాలకు నిధులు మంజూరు సందర్భంలో బీమా సౌలభ్యం కలిగించడం జరిగిందని మూడు నెలల కాలంలో తిరిగి సంఘాలకు ఆయా నిధులు జమ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా 2025- 26 పొటెన్షియల్ వార్షిక క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్క రించారు. ఈ కార్యక్ర మంలో ఆర్.బి.ఐ జోనల్ అధికారి గిరిధర్, యు.బి.ఐ రీజినల్ మేనేజర్ రంగయ్య నాయుడు, జిల్లా స్థాయి అధికారులు బ్యాంకర్లు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం ఉత్తిదే

### -కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని రెవిన్యూ, మైనింగ్ అధికారులు



**చీరాల, జూన్ 24(తెలుగు రాష్టం ప్రతినిధి):** ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్న కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాలు పేపర్లకే పరిమితమయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోని రెవిన్యూ, మైనింగ్ అధికారులు ఇసుక అక్రమ రవాణాదారులతో కుమ్మక్కు అయిన ఫలితంగా పచ్చని పంట పొలాల మధ్య ఇసుక క్వారీలు ఏర్పడ్డాయి. వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ వేటపాలెం రెవిన్యూ సర్వే నెంబరు 22/2 విస్తీర్ణం య.04.15 సెంట్లు భూమిలో ఇసుక తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయనే సమాచారం రెవిన్యూ, మైనింగ్ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చినా స్పందించే పరిస్థితి కనిపించడం లేదు. ఇసుక అక్రమ తవ్వకాలు వలన భూగర్భ జలాలు సైతం బయల్పడ్డాయి. గతంలో కంటే మూడింతలు ఇసుక అక్రమ తవ్వకాలు జరిగిన ఆనవాళ్ళు కనిపిస్తున్నాయి.గత ఫిబ్రవరి 22న ఇదే ప్రదేశంలో ఇసుక తవ్వకాలు జరుపుతున్న విషయమై రెవిన్యూ, మైనింగ్ అధికారులకు స్థానికులు ఫిర్యాదుచేయడంతో జిల్లా మైనింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సహకారంతో జరిపిన తనిఖీలలో 388 క్యూబిక్ మీటర్లు ఇసుక అక్రమ తవ్వకం జరిపి రవాణా చేసినట్లు గుర్తించారు. అక్రమ రవాణా దారు ఆనంద్ వాంగ్మూలం నమోదు చేసిన మైనింగ్ అధికారులు భూమి యజమానికి, లీజుదారునికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని, విచారణ అనంతరం ఫెనాల్టీలు విధిస్తామని తెలిపినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ప్రస్తుతం మండలంలో ఆవుల అశోక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాదారులతో లాలూచి పడి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనీ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ముంపు ప్రజలను అప్రమత్తం చేయాలి



**వి ఆర్. పురం, జూన్ 24 (తెలుగు రాష్టం విలేఖరి):** వి ఆర్ పురం మండలంలోని స్థానిక తహసీల్దార్ సరస్వతి ఆధ్వర్యంలో జడ్పీటీసీ, ఎంపీపీ సమక్షంలో ఎంపీడీఓ కార్యాలయంలో గోదావరి, శబరి నదులతో సంభావించు వరదలపై ముందస్తు జాగ్రత్తలు, సూచనలు, ప్రణాళికలు కొరకు మండల స్థాయిలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, బోట్స్ మరియు లాంచీల యాజమాన్యం, పెద్దల అందరితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ వరదల సమయంలో ముంపు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్త చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి ధైర్యం చెబుతూ సహాయ,సహకారాలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మండల ప్రజా పరిషత్ అధికారులు,అధికారులు, విద్యశాఖ,వైద్య శాఖ అటవీశాఖ పోలీస్ శాఖ విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ,పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొప్పర్రు విచ్చలవిడిగా అక్రమ చెరువులు తవ్వకాలు.

### - మామూళ్ల మత్తులో అధికారులు.

**నరసాపురం, జూన్24( తెలుగు రాష్టం విలేఖరి):** పంట పొలాలను చెరువులుగా మార్చేస్తున్న అధికారులు ఏమీ పట్టినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావు ఇస్తుంది. నర్సాపురం మండలం కొప్పరు గ్రామపంచాయతీ పరిధిలో పలుచోట్ల అక్రమ చెరువుల తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. పంట పొలాలను సైతం చెరువులుగా మార్చేస్తున్న ఏ శాఖ అధికారి కూడా పట్టించుకోకపోవడం , తమకేమీ తెలియదని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఈ అక్రమ చెరువుల తవ్వకాల విషయంలో ఎవరికి వారికే పెద్ద మొత్తంలో వసూళ్లు దంద కొనసాగిందని పలువురు బహిరంగంగానే పేర్కొంటున్నారు. మత్స్య శాఖ అధికారులు సైతం ఈ చెరువుల తవ్వకాల విషయం మాకు తెలియదని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఏదేమైనా జోరుగా అక్రమ చెరువులు తవ్వకాలు జరుగుతున్న అధికారి గణం మాకు తెలీదు, మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

## 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 21,262 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక విడుదల.

**-వ్యవసాయానికి రూ.13,845 కోట్లు కేటాయింపు -వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**




ఏలూరు,జూన్,24(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏలూరు జిల్లాలో 2025-26 అర్దిక సంవత్సరానికి సంబంధించి రూ.21,262 కోట్లతో వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విడుదల చేశారు. మంగళవారం స్ధానిక కలెక్టరేట్ లో జిల్లా స్ధాయి బ్యాంకర్ల సమావేశంలో 2025-26 సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను విడుదలచేస్తూ గతంకన్నా 3 వేల కోట్ల రూపాయలు అధనంగా వార్షిక రుణ ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రూ. 13,845 కోట్లతో ప్రాధాన్యతనివ్వడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగాలకు రూ. 18,243 కోట్లు, ప్రాధాన్యత రంగాలకు రూ. 3,018 కోట్లు, కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో వ్యవసాయ స్వల్పకాలిక రుణాల కింద రూ. 8,396 కోట్లు, వ్యవసాయ టరమ్ లోన్స్ (వ్యవసాయ అనుబంధ రంగాలు) కింద రూ.4,338 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయలకు రూ. 1,111 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ.3,343 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగానికి రూ. 1,055 కోట్లు, వార్షిక రుణ ప్రణాళికలో పొందుపర్చారు. గత ఏడాది వార్షిక రుణ ప్రణాళికలో రూ. 18,256 కోట్లకు గాను రూ. 21,816 కోట్లతో 119 శాతం లక్ష్యాన్ని సాధించారు. ఆయా రంగాలకు నిర్ధేశించిన రుణాలను నూరుశాతం లక్ష్యాలను సాధించే దిశగా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు విరివిగా రుణాలు అందించడంలో బ్యాంకర్లు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో యూనియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు, ఆర్బిఐ ఎజిఎం అబిషేక్ రాజ్, ఎల్ డిఎం డి. నీలాద్రి, నాబార్డు డిడిఎం పి. అనీల్ కాంత్, డిఆర్ డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి, జెడ్పి సిఇఓ శ్రీహరి, పశుసంవర్ధక శాఖ జెడి గోవిందరాజులు, జిల్లా ఉధ్యానశాఖ అధికారి ఎస్. రామ్మోహన్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం. హబీబ్ భాషా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, బి.సి. కార్పోరేషన్ ఈడి ఎన్. పుష్పలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 26న ఉమ్మడి పశ్చిమ గోదావరి జెడ్పి స్థాయీ సంఘం సమావేశాలు

ఏలూరు,జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈనెల 26న ఉమ్మడి పశ్చిమ గోదావరి జెడ్పి స్ధాయీ సంఘం సమావేశాలు జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు జెడ్పి సిఇఓ శ్రీహరి తెలిపారు. ఈనెల 26 వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటలకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ యొక్క 1 నుండి 7 వరకు గల స్ధాయీ సంఘం సమావేశాలు జిల్లా ప్రజాపరిషత్తు కార్యాలయం యందు నిర్వహించబడునని తెలిపారు.సదరు సదరు సమావేశాలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని గౌరవ మంత్రివర్యులు ,పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జెడ్పిటిసిలు, ఏలూరు,పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాలోని అధికారులు అందరూ హాజరవుతారని తెలిపారు.

## పేద విద్యార్థులకు అండగా ఉంటాం

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం, జూన్24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):

పేద విద్యార్థులకు, అభాగ్యులకు తాము, తమ కూటమి ప్రభుత్వం అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఐఐటీ భువనేశ్వర్లో సిఎస్ఈ సీటు సాధించిన స్ధానిక రామచంద్రరావు పేటకు చెందిన పవన్ అనే పేద విద్యార్థికి సపోర్ట్ కోసం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ. 70 వేలు విలువైన లాప్ టాప్ ను తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఈ రోజు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునే విషయంలో తాము ఎప్పుడూ ముందుంటామన్నారు. ఆ నేపధ్యంలో ఇటీవల స్ధానిక 13, 14 డివిజన్ల పర్యటనకు వెళ్లిన నేపథ్యంలో పవన్ బంధువులు తన వద్దకు వచ్చి పవన్ కు లాప్ టాప్ ఇప్పించి అతని ఉన్నతికి సహకరించాలని కోరగా ఈ రోజు పవన్ కు లాప్ టాప్ అందించమన్నారు. అంతే కాకుండా తమ ట్రస్ట్ తరపున నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామన్నారు. పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం, అభాగ్యులకు వైద్య ఖర్చులు కోసం ఆర్థిక సహకారం అందిస్తున్నామన్నారు. అలాగే నిరుపేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కాగా కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజమండ్రిలో ఒక్కరికి కూడా సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షలాది మందికి కూటమి ప్రభుత్వం సహకారాన్ని అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని వారికి సీఎం సహాయ నిధి ద్వారా ఇలా ఆర్థిక సహాయం అందేలా తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి పాలనలో మహిళలకు రక్షణ, భద్రత కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నక్కా దేవివరప్రసాద్, అజ్జరపు రమేష్, బత్తుల కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు, ఉద్యానవన పంటలకు, పాడిపశువుల రైతులకు రుణాలు మంజూరులో అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి.

**-పోలవరం నిర్వాసితులు నివసిస్తున్న ప్రాంతాల్లో కొత్త బ్యాంకు బ్రాంచిలు ఏర్పాటు చేయాలి.**

**-బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.**




ఏలూరు,జూన్,24,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కౌలు రైతులకు, ఉద్యానవన పంటలకు, పాడి రైతులకు రుణాలు మంజూరులో అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం స్ధానిక జిల్లా కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ రుణాలు, పిఎం సూర్యఘర్, ఎస్ హెచ్ జి బ్యాంకు లింకేజి, పిఎం స్వానిధి, పిఎం విశ్వకర్మ, తదితర పధకాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భూమిపై సాగుచేస్తూ సిసి ఆర్ సి కార్డుగల కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలని ఇదే సమయంలో ఉద్యాన, పాడి రైతులకు అవసరమైన రుణాలు మంజూరుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పాడి పశువులకు సంబంధించి సంబంధిత రైతుల నుండి ధరఖాస్తులు పశు సంవర్ధకశాక సేకరించి బ్యాంకర్ల ద్వారా రుణాలు అందించడంపై చొరవ చూపాలన్నారు. కోకో ఆయిల్ ఫామ్ కు సంబంధించి పోస్ట్ హార్ వెస్టింగ్, ప్లాట్ ఫామ్ నిర్మాణాలు, తదితరాలకు సంబంధించి సబ్సిడిపై రుణాలు అందించడంలో బ్యాంకర్లు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. చిన్న, మధ్యతరహా పుడ్ ప్రోసెసింగ్ 100యూనిట్లు నెలకొల్పే లక్ష్యంగా డిఆర్డిఏ, మెప్మా, బ్యాంకర్ల సమన్వయంతో పనిచేసి యూనిట్లు త్వరితగతిన స్ధాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మినీ రైస్ మిల్లులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే 50 యూనిట్ల స్ధాపనకు అందిన ధరఖాస్తులపై చర్యలు చేప్టట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పోలవరం నిర్వాసితులు నివసిస్తున్న కొత్త కాలనీల్లో జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం తదితర ప్రాంతాల్లో కొత్త బ్యాంకు బ్రాంచిలు ప్రతిపాధించాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన, తదితర పధకాలపై జూలై 1 నుండి సెప్టెంబరు 30 వరకు జిల్లాలోని 547 గ్రామ పంచాయితీల్లో విస్త్రృత అవగాహన కార్యక్రమాలు చేపట్టెందుకు యంపిడివోలతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న పిఎం ఈజిపి యూనిట్లు అన్నింటిని త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిఎం సూర్యఘర్ కు సంబంధించి తిరస్కరించిన, పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారంలో చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడంలో నూరు శాతం లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో యూనియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు, ఆర్బిఐ ఎజిఎం అబిషేక్ రాజ్, ఎల్ డిఎం డి. నీలాద్రి, నాబార్డు డిడిఎం పి. అనీల్ కాంత్, డిఆర్ డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి, జెడ్పి సిఇఓ శ్రీహరి, జిల్లా ఉధ్యానశాఖ అధికారి ఎస్. రామ్మోహన్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం. హబీబ్ భాషా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, బి.సి. కార్పోరేషన్ ఈడి ఎన్. పుష్పలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పద్మశ్రీ పురస్కార గ్రహీత, శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్.ఆర్ రాజు ఇక లేరు..





భీమవరం, జూన్ 24(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

న్యూక్లియర్ ఫిజిక్స్ శాస్త్రవేత్త, గాంధీయవాది , మహాత్మా గాంధీ మెమోరియల్ ట్రస్ట్ (పెద ఆమిరం ) వ్యవస్థాపకులు పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఎం.ఆర్ రాజు (95) మంగళవారం తెల్లవారుజామున కాల ధర్మం చెందారు . ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ చేసిన డాక్టర్ ఎం ఆర్ రాజు స్వామి జ్ఞానానంద శిష్యులు కూడా , అమెరికాలోని లాస్ ఆల్మాస్ డిఫెన్స్ లేబరేటరీ లో శాస్త్రవేత్తగా పనిచేశారు అనంతరం భారతదేశం లో గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను అందించే లక్ష్యంతో మాతృభూమి కి తిరిగివచ్చి పెద అమిరంలో మహాత్మా గాంధీ ట్రస్ట్ ఏర్పాటు చేసి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందించారు డాక్టర్ ఎంఆర్ రాజు సేవలు గుర్తించి ఆనాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం 2006వ సంవత్సరంలో పెద ఆమిరం లోని మహాత్మా గాంధీ మెమోరియల్ ట్రస్ట్ సందర్శించి డాక్టర్ ఎమ్మార్ రాజు సేవలను కొనియాడారు. అటామిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్ డాక్టర్ అనిల్ కాకోద్కర్ కూడా మహాత్మా గాంధీ మెమోరియల్ ట్రస్ట్ ను సందర్శించి ఎమ్.ఆర్ రాజు సేవలను అభినందించారు.డాక్టర్ ఎమ్మార్ రాజు సేవలకు గాను భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించింది ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా 2013లో పద్మశ్రీ పురస్కారమును డాక్టర్ ఎంఆర్ రాజు అందుకున్నారు . మాతృభాషలో విద్యాభ్యాసం జరగాలని డాక్టర్ ఎమ్.ఆర్ రాజు భావించేవారు బాలలంటే ఎంతో ప్రేమ కనపరిచేవారు నేటి బాలలే రేపటి దేశ సంపద అని చెబుతూ ఉండేవారు పలువురు పేద విద్యార్థులకు ధన సహాయము చేసేవారు అయితే గుప్త సహాయము గురించి చెప్పేవారు కాదు. ఆయన చెప్పేది ఆచరించేవారు డాక్టర్ ఎమ్మా రాజులోని గాంధీభావాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి ,గాంధీ స్మారక నిధిలు 2024వ సంవత్సరమున మహాత్మా గాంధీ శాంతి పురస్కారం ఆయనకు అందించారు. డాక్టర్ ఎమ్మార్ రాజుకు దేశ విదేశాల్లో ఎందరో అభిమానులు, శిష్యులు ఉన్నారు. పాఠశాలలు ,కళాశాలలు సందర్శించి తన భావాలను విద్యార్థులతో ఎం.ఆర్ రాజు పంచుకునేవారు. వారిని తీర్చిదిద్దడానికి అబ్దుల్ కలాం తరహాలో కృషి చేసేవారు.. డాక్టర్ ఎం, ఆర్ రాజు మరణ వార్తను తెలుసుకొని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణంరాజు, పాలకొల్లు మాజీ శాసనసభ్యులు డాక్టర్ త్సవటపల్లి సత్యనారాయణమూర్తి ( బాబ్జీ)లు ఎమ్.ఆర్ రాజు గృహానికి వెళ్లి ఆయన పార్థీవ దేహమునకు నివాళు లర్పించి కుటుంబ సభ్యులు సాయి, కుమారులు మంతెన రామ్ కుమార్ రాజు, దంతులూరి రంగరాజు తదితరులకు తమ సంతాపాన్ని తెలియజేశారు.. సర్వోదయ మండలి నాయకులు ఇందుకూరి ప్రసాద్ రాజు,శశి స్కూల్ మురళి, రాయప్రోలు భగవాన్, పేరిచర్ల లక్ష్మణ వర్మ, డిఎన్ఆర్ నాగరాజు, గోకరాజు పెదబాబు, చినబాబు, పద్మావతి వెంకటేశ్వర దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ముదునూరి సత్యనారాయణ రాజు, దండు వెంకట కృష్ణంరాజు తదితరులు డాక్టర్ ఎం. ఆర్ రాజుకు నివాళు లర్పించారు.

## 25 నుండి పెద్దాపురం శ్రీ మరిడమ్మ జాతర..

**-10 లక్షల మంది పైగా భక్తులు వస్తారని అంచనా..**



కాకినాడ జూన్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉభయగోదావరి జిల్లాల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతోన్న పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాలు ఈనెల 25వ తేదీ ఆషాఢ శుద్ధ పాడ్యమి గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి.తెలంగాణలో సమ్మక్క సారక్క జాతర తరహాలోనే జిల్లాలోని పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆషాఢ జాతర జరుగుతుంది.ఇక్కడ అమ్మవారు స్వయంభువుగా వెలిశారు.అప్పట్లో ఈ ప్రాంతం పూర్తి అటవీ ప్రాంతంగా ఉండేది.ఇక్కడి ప్రజలు కలరా,మసూచి వంటి అంటు వ్యాధులతో బాధపడేవారు.ఆ సమయంలో ఓ బాలిక గ్రామానికి వచ్చి ఇలా బాధపడుతున్న వారిని పలకరించి వెడితే వెంటనే కోలుకునేవారు.ఆ బాలిక సామాన్యురాలు కాదని దేవతగా గ్రహించడంతో ఆమె అంతర్ధానమై సమీపంలోని చెరువు వద్ద పశువుల కాపరికి కనబడి తాను చింతపల్లి వారి ఆడపడుచునని ఈ ప్రాంతంలో తనకు గుడి కట్టాలని సూచించినట్లు స్థలపురాణం. చింతపల్లి వారి కుటుంబీకులు, గ్రామస్తులు కలిసి ఆ ప్రాంతంలో వెదకగా ఒకచోట పసుపు రాసిన కర్ర కనబడడంతో దానిని తీసుకొచ్చి ప్రతిష్టించారు. మూలవిరాట్టు, అతిపెద్ద అమ్మవారి విగ్రహం, ఉత్సవమూర్తులు ఏర్పాటు చేశారు. అప్పటినుంచి అమ్మవారి ఖ్యాతి దేశవ్యాప్తమై ప్రజలు తరలివచ్చి భక్తి శ్రద్ధలతో కొలుస్తున్నారు.అలాగే ఇక్కడ అమ్మవారికి పూజలు చేసిన వారికి కోర్కెలు నెరవేరుతాయన్న నమ్మకం భక్తులు రాక పెరిగింది.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రీతిపాత్రమైన ఆషాఢ మాసం అంతా జాతర మహెూత్సవాలు శోభాయమానంగా నిర్వహిస్తారు.అలాగే సాధారణ దినాల్లో ప్రతినెల ఆదివారం, మంగళవారం, శుక్రవారం భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.నిత్య కుంకుమార్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఒకప్పుడు జంతు బలులు ఉండేవి కానీ కాలమాన పరిస్థితులు మారడంతో భక్తులు జీవహింసకు దూరంగా ఉంటున్నారు. 2023లో ప్రధానమంత్రి మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో ఈ అమ్మవారి ప్రాశస్త్యం తెలియజేయడం,సమ్మక్క సారక్క స్థాయిలో పెద్దాపురం మరిడమ్మ జాతర ఉంటుందని స్వయంగా ఆయన చెప్పడంతో దేశవ్యాప్తంగా ఈ ఆలయ విశిష్టత మరింత పెరిగింది.ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. ఆదివారం వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో ప్రతి ఆదివారం భక్తులు సహకారంతో అన్నదానాలు నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉంటే ఆషాడ మాసంలో నెలరోజులతో పాటు శ్రావణమాసం మొదటి వారం వరకు ఇక్కడ జాతర జరుగుతుంది. సమ్మక్క సారక్క జాతరను తలపింపజేస్తుంది.ఈ నెల 24వ తేదీ మంగళవారం రాత్రి జాగరణ అనంతరం 25వ తేదీ నుంచి అమ్మవారి తీర్థ మహెూత్సవములు ప్రారంభమవుతాయి.జూలై 31 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్,ఈఓ కె విజయలక్ష్మి,వంశపారంపర్య ధర్మకర్త, చైర్మన్ డా.చింతపల్లి బ్రహ్మాజీ తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవ మూర్తిని రథంపై ఉంచి రథోత్సవంతో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. తప్పెడిగుళ్లు, పెద్ద పులి ఆట,సూలాల సంబరం, కాళికాదేవి వేషధారణలు, పొడవు కాళ్ళు, కాంతారా, అఘోర తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జూలై 4వ తేదీ ఒక్కరోజు కుంభం పోయడంతో అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పించరు.ఈ ఆషాడ జాతరలో మంగళ, శుక్రవారంలలో సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తారు. లక్షలాది మంది వచ్చే జాతర కావడంతో దాదాపుగా ఏర్పాట్లు పూర్తిచేసారు. పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరి రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వైద్య శిబిరాలు, వృద్ధులు, పిల్లలకు పాలు, భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. ప్రజాప్రతినిధులు,అధికారులు, ప్రజలు,దాతల సహకారంతో జాతర విజయవంతంగా పూర్తి చేస్తామని కార్యనిర్వహణాధికారి విజయలక్ష్మి తెలిపారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

**-వైసీపీ నాయకులు నరసింహారావు, మాదిరెడ్డి కృష్ణబాబు**



ఎటపాక, జూన్ 24 (తెలుగు రాష్ట్రం విలేఖరి):

మండల పరిధిలోని వెంకటరెడ్డిపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమావేశం అయ్యారు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలు మరియు పలు సంక్షేమ పథకాలు అమలు విషయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన అమలు పరచకుండా తీవ్ర జాప్యం చేస్తున్నదని అదేవిధంగా తల్లికి వందనం ప్రతిబంధకాల పేరుతో అర్హులైన వారికి ఆపకుండా అందించాలని,రైతన్నలకు అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సహాయం అందించాలని,నిరుద్యోగ భృతి నిరుద్యోగులకు ఇవ్వాలని, సామాజిక పింఛన్లు భర్త చనిపోయిన వారికే కాకుండా వృద్ధులు,వికలాంగులకు కూడా నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని అదేవిధంగా ముంపు మండలాలు అయిన కూనవరం ఎటపాక వి.ఆర్.పురం చింతూరు లలో ముందస్తు వరద సహాయక చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగని సమయాయత్త పరచి, ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రి ప్రగాఢ నరసింహారావ, అల్లూరి జిల్లా వైసీపీ కమిటీ సభ్యులు మాదిరెడ్డి కృష్ణబాబు, మండల అధ్యక్షులు తానికొండ వాసు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పసుపులేటి లక్ష్మణరావు, రాష్ట్ర వై.కా.పా కమిటీ సభ్యులు రంబాల నాగేశ్వరరావు, గొల్లపల్లి శివ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 9 ఫోర్లు, 16 సిక్స్‌లతో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ ఫ్యాన్..



ఐపీఎల్ 2025లో వైభవ్ సూర్యవంశీ హల్చల్ చేసి ప్రపంచ వ్యాప్తంగా పేరు సంపాదించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు విపరీతంగా పెరిగిపోయారు. అయితే, వైభవ్ సూర్యవంశీ అభిమాని ఒకరు ప్రస్తుతం అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్‌లో కూడా ఆడుతున్నాడు. ఆ ప్లేయర్ ఎవరో కాదు, తన కెప్టెన్సీలో అండర్-19 ప్రపంచ కప్‌ను భారత్ గెలుచుకుంది. ఆయన పేరే ఉన్ముక్త్ చంద్. భారత్‌లో అవకాశాలు లేకపోవడంతో ఉన్ముక్త్ అమెరికాకు వెళ్లాడు. ప్రస్తుతం అతను%మీజ%లో ఆడుతున్నాడు. తాజాగా తన బ్యాటింగ్‌తో వార్తల్లో నిలిచాడు. తన బ్యాటింగ్ పరాక్రమంతో లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్‌కు గొప్ప విజయాన్ని అందించడమే కాకుండా, వ్యక్తిగతంగానూ పలు రికార్డులను తిరగరాశారు. ముఖ్యంగా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి తాను వీరాభిమానినని చెప్పుకునే ఉన్ముక్త్ చంద్, ఈ సీజన్‌లో 161 పరుగులు సాధించి టాప్ రన్ స్కోరర్‌లలో ఒకరిగా నిలిచారు.

### వైభవ్ సూర్యవంశీకి ఉన్ముక్త్ చంద్ అభిమానం..

వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఐపీఎల్‌లో తన బ్యాట్ వేగంతో, అద్భుతమైన హ్యాండ్-ఐ కోఆర్డినేషన్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆయన బ్యాటింగ్ స్టైల్‌కు ముగ్ధుడైన ఉన్ముక్త్ చంద్, వైభవ్ సూర్యవంశీకి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఒక స్టార్ ఆటగాడు చిన్న ఆటగాడికి అభిమాని కావడమనేది క్రికెట్ ప్రపంచంలో అరుదుగా చూసేది. వైభవ్ సూర్యవంశీ వంటి వర్ధమాన తారలు కూడా తమ ఆటతో అభిమానులను సంపాదిస్తున్నారని, ఆ జాబితాలో ఉన్ముక్త్ చంద్ కూడా చేరాడు.

### సీటెల్ ఓర్కాస్‌పై మెరుపు ఇన్నింగ్స్..

MLC 2025లో జూన్ 22న సీటెల్ ఓర్కాస్, లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఉన్ముక్త్ చంద్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచారు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన చంద్, కేవలం 58 బంతుల్లో 148కు పైగా స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 86 పరుగులు సాధించారు. ఈ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 4 భారీ సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్ జట్టుకు విజయాన్ని అందించడమే కాకుండా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా గెలుచుకున్నాడు.

ఈ మ్యాచ్‌లో సీటెల్ ఓర్కాస్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ 18.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసి విజయం సాధించింది. ముఖ్యంగా ఉన్ముక్త్ చంద్, సైఫ్ బదర్ మధ్య 139 పరుగుల భాగస్వామ్యం లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ తరపున ఏ వికెట్‌కైనా అత్యధిక భాగస్వామ్యంగా రికార్డు సృష్టించింది.

### MLC 2025లో ఉన్ముక్త్ చంద్ గణాంకాలు..

ప్రస్తుతం MLC 2025లో ఉన్ముక్త్ చంద్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. నాలుగు మ్యాచ్‌ల్లో 53.67 సగటుతో, 134.16 స్ట్రైక్ రేట్‌తో 161 పరుగులు సాధించాడు. ఈ సీజన్‌లో ఆయన రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. ఇది లీగ్‌లో అత్యధిక అర్ధ సెంచరీలు సాధించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. అలాగే, ఓ మ్యాచ్‌లో అజేయంగా 86 పరుగులతో నిలిచి, ఈ సీజన్‌లో అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు నమోదు చేశాడు. మొత్తం రన్ స్కోరర్ల జాబితాలో ప్రస్తుతం ఉన్ముక్త్ చంద్ ఆరో స్థానంలో ఉన్నాడు.

### కొన్ని కీలక రికార్డులు..

లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ తరపున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా ఉన్ముక్త్ చంద్ రికార్డు సృష్టించారు. ఇది ఆయనకు 10వ మ్యాచ్.

ఈ సీజన్‌లో 161 పరుగులు సాధించి, టాప్ రన్ స్కోరర్లలో ఒకరిగా నిలిచాడు.

ఒకే ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు కొట్టిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.

ఒకప్పుడు భారత అండర్-19 జట్టుకు నాయకత్వం వహించి ప్రపంచ కప్ అందించిన ఉన్ముక్త్ చంద్, భారత జట్టులో స్థానం దక్కకపోవడంతో అమెరికాకు వెళ్లి అక్కడ క్రికెట్ ఆడుతున్నారు. MLCలో ఆయన ప్రదర్శన భారత అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. వైభవ్ సూర్యవంశీ అభిమానిగా ఉన్ముక్త్ చంద్ అద్భుత ప్రదర్శన, క్రికెట్ ప్రపంచంలో అభిమానం, ఆటపట్ల అంకితభావం ఎంత ముఖ్యమో మరోసారి రుజువు చేసింది.

# అంతర్జాతీయ హాకీకి లలిత్ వీడ్కోలు



రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత లలిత్ ఉపాధ్యాయ అంతర్జాతీయ హాకీకి వీడ్కోలు పలికాడు. 2014 ప్రపంచకప్‌లో అరంగేట్రం చేసిన ఈ ఫార్వర్డ్.. 2020 టోక్యో, 2024 పారిస్ ఒలింపిక్స్ కాంస్యం గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఐరోపా ప్రో హాకీ లీగ్‌లో ఆదివారం బెల్జియంతో మ్యాచ్ ముగిసిన అనంతరం లలిత్ వీడ్కోలు గురించి వెల్లడించాడు. "చిన్న గ్రామం నుంచి నా ప్రయాణం మొదలైంది. ఒలింపిక్ పోడియంపై నిలవడాన్ని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటా. భారత్ విజయాల్లో నా వంతు పాత్ర పోషించడం ఎంతో గర్వంగా ఉంది" అని లలిత్ చెప్పాడు. జూన్ 15న ఆస్ట్రేలియాతో ఆడిన మ్యాచే లలిత్ కెరీర్‌లో చివరిది. మొత్తంగా 183 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అతడు 67 గోల్స్ కొట్టాడు. 2016 ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ, 2017 ఆసియాకప్‌లో నాలుగేసి గోల్స్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. 2017 హాకీ ప్రపంచ లీగ్ ఫైనల్ టోర్నీలో కాంస్యం, 2018 ఛాంపియన్స్ ట్రోఫీలో రజతం, 2018 ఆసియా క్రీడల్లో కాంస్యం, 2018 ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో స్వర్ణం లలిత్ ఖాతాలో ఉన్నాయి. 2022 ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత జట్టులోనూ లలిత్ సభ్యుడే. హాకీలో సేవలకు గుర్తింపుగా 2021లో అతడికి అర్జున అవార్డు దక్కింది.

# బ్యాడ్‌లక్ ప్లేయర్‌కు వెల్‌కం చెప్పిన చెన్నై కెప్టెన్



టీమిండియాకు దూరంగా ఉన్న పృథ్వీ షా ముంబై రంజీ జట్టును విడిచిపెట్టాడు. ఇప్పుడు అతను వచ్చే సీజన్ నుంచి వేరే జట్టుకు ఆడటం కనిపిస్తుంది. ఈ టీమిండియా బ్యాడ్ లక్ ప్లేయర్‌కు 3 జట్ల నుంచి ఆఫర్లు వచ్చాయని నివేదికలు వినిపించాయి. కానీ, అతను చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో ఆడటం చూడొచ్చు. ఎందుకంటే, తదుపరి దేశీయ సీజన్‌లో పృథ్వీ షా మహారాష్ట్ర తరపున ఆడటం చూడవచ్చు అనే వార్తలు వస్తున్నాయి. రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్ర కెప్టెన్, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు కూడా కెప్టెన్‌గా ఉన్నాడు.

### పృథ్వీ షా, ముంబై మధ్య తెగిన సంబంధం..

సోమవారం ముంబై క్రికెట్ అసోసియేషన్ తో తన సంబంధాలను పృథ్వీ షా తెంచుకున్నాడు. జట్టును విడిచిపెట్టడానికి NOC కోరుతూ ఆ ఆటగాడు MCAకి ఈ-మెయిల్ పంపిన సంగతి తెలిసిందే. సాయంత్రానికి అతనికి అనుమతి లభించింది. పృథ్వీ షా ముంబై క్రికెట్ జట్టుతో తన కెరీర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. అండర్ -19 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత స్టార్‌గా మారాడు. తన తొలి రంజీ మ్యాచ్ లోనే తమిళనాడుతో జరిగిన రెండవ ఇన్నింగ్స్ లో సెంచరీ సాధించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా కూడా ఎంపికయ్యాడు.

### పృథ్వీ షా కెరీర్‌కు రెక్కలు వస్తాయా?

గత 2-3 సంవత్సరాలుగా పృథ్వీ షా కెరీర్ క్రమంగా క్షీణిస్తూ వస్తోంది. ఈ ఆటగాడిని ఒకప్పుడు టీం ఇండియా తదుపరి స్టార్‌గా పరిగణించేవారు. కానీ, ఇప్పుడు పృథ్వీ షా ఐపీఎల్, టీం ఇండియాకు దూరమయ్యాడు. మొదట షాను టీం ఇండియా నుంచి తొలగించారు. ఆ తర్వాత ముంబై జట్టు నుంచి కూడా బయటకు పంపారు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కూడా ఎవరూ అతన్ని కొనుగోలు చేయలేదు. దీనికి కారణం అతని పేలవమైన ఫిట్‌నెస్. అతని శరీరంలో కొవ్వు శాతం చాలా ఎక్కువగా ఉందని, దీనిని కారణంగా చూపుతూ ముంబై సెలెక్టర్లు అతన్ని జట్టు నుంచి తొలగించారని వార్తలు వినిపించాయి. అయితే, ఇప్పుడు ఈ ఆటగాడు తన ఫిట్‌నెస్‌పై పని చేస్తున్నాడు. ఇప్పుడు అతను మహారాష్ట్ర జట్టుతో ఎలా రాణిస్తాడో చూడాలి.

### పృథ్వీ షా కెరీర్..

పృథ్వీ షా ఫస్ట్ క్లాస్ కెరీర్ గురించి మాట్లాడుకుంటే, ఈ 25 ఏళ్ల ఆటగాడు 58 మ్యాచ్‌ల్లో 46 కంటే ఎక్కువ సగటుతో 4556 పరుగులు చేశాడు. ఇందులో 13 సెంచరీలు ఉన్నాయి. షా లిస్ట్ ఏ క్రికెట్‌లో 10 సెంచరీల సహాయంతో 3399 పరుగులు చేశాడు. ఈ ఆటగాడు టీ20లో కూడా 2902 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ కూడా ఉంది.

# లీడ్స్ టెస్ట్‌లో కచ్చితంగా ఫలితం తేలుతుంది: కేఎల్ రాహుల్



లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ పోరు దాదాపు ముగింపునకు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో కచ్చితంగా ఫలితం తేలుతుందని నాలుగో రోజు ఆట ముగిసిన తర్వాత కేఎల్ రాహుల్ అన్నాడు. అలాగే జట్టులో తనకు విభిన్న బాధ్యతలు, పాత్రలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నాడు. తనకు సరిపోయే బ్యాటింగ్ ఆర్డర్ ఏంటో తిరిగి తెలుసుకున్నందుకు ఆనందంగా ఉందన్నాడు.

'రెండు సంవత్సరాలుగా, బ్యాటింగ్ ఆర్డర్‌లో నా స్థానం ఏంటి? నాకు ఏది సౌకర్యంగా ఉందో.. నేను మర్చిపోయాను! నాకు విభిన్న బాధ్యతలు, పాత్రలు ఇవ్వడం సంతోషంగా ఉంది. ఇది నాలో చాలా ఉత్తేజం నింపింది. నాకు నేను సవాలు విసురుకోవడానికి సాయపడింది. నన్ను మరింత రాటుదేలేలా చేసింది. నేను ఈ ప్రయాణాన్ని ఆస్వాదించాను' అని నాలుగో రోజు ఆట ముగిసిన అనంతరం కేఎల్ రాహుల్ అన్నాడు. అలాగే మొదటి టెస్ట్ మ్యాచ్ చివరిరోజు కచ్చితంగా ఫలితం తేలుతుందని అతడు ఆశాభావం వ్యక్తంచేశాడు. భారత బౌలర్లు ఇంగ్లాండ్‌ను ఆలౌట్ చేసి, సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధిస్తారని విశ్వాసం వ్యక్తంచేశాడు. 'మొదటి టెస్ట్ మ్యాచ్‌కు బ్లాక్ బస్టర్ ముగింపు రానుంది. కచ్చితంగా ఫలితం తేలుతుంది. ఇంగ్లాండ్ వాళ్లూ ఈ విషయాన్ని చెప్పారు. మా బౌలర్లు 10 వికెట్లు తీసుకొని టీమ్‌ఇండియాకు విజయాన్ని అందిస్తారు' అని కేఎల్ రాహుల్ విశ్లేషించాడు.

భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ 137 పరుగులు చేశాడు. రిషభ్ పంత్ (115)తో కలిసి నాలుగో వికెట్‌కు 195 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఇద్దరు బ్యాటర్లు రాణించడంతో టీమ్‌ఇండియా.. ఇంగ్లాండ్ ముందు 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది. నాలుగో రోజు చివర్లో 6 ఓవర్లు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 21 పరుగులు చేసింది. మరో 350 పరుగులు వెనకబడి ఉంది.

# రిషభ్ పంత్.. భారత్ నుంచి ఒకే ఒక్కడు



లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్, టీమ్‌ఇండియా మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ చరిత్ర సృష్టించాడు. మొదటి, రెండో ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు సాధించాడు. ఇలా ఒక టెస్ట్ మ్యాచ్‌లో రెండు సెంచరీలు సాధించిన మొదటి భారత వికెట్ కీపర్‌గా, ప్రపంచంలో రెండో వికెట్ కీపర్‌గా నిలిచాడు. లీడ్స్ టెస్ట్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రిషభ్ పంత్.. మొదటి ఇన్నింగ్స్‌లో 178 బంతుల్లో 75.28 స్ట్రైక్‌రేట్‌తో 134 పరుగులు సాధించాడు. ఇందులో 12 ఫోర్లు, 6 సిక్స్‌లున్నాయి. రెండో ఇన్నింగ్స్‌లో 140 బంతుల్లో 84.29 స్ట్రైక్‌రేట్‌తో 118 పరుగులు చేశాడు. ఇందులో 15 ఫోర్లు, 3 సిక్స్‌లున్నాయి. ఇలా ఒకే టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో రెండు సెంచరీలు.. వికెట్ కీపర్ విభాగంలో పంత్‌కంటే ముందు కేవలం ఆండీ ఫ్లవర్ మాత్రమే చేశాడు. ఈ జింబాబ్వే ఆటగాడు 2001లో హరారే వేదికగా దక్షిణాఫ్రికాపై ఆడిన ఓ టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 142 రన్స్ సాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో 199 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

### గవాస్కర్ మూడు సార్లు.. ద్రవిడ్ రెండు సార్లు!

భారత బ్యాటర్లలో సునీల్ గవాస్కర్ మూడు సార్లు, రాహుల్ ద్రవిడ్ రెండు సార్లు ఈ ఫీట్ సాధించారు. భారత్ తరఫున మొట్టమొదట విజయ్ హజారే.. 1948లో ఆస్ట్రేలియా మీద ఒకే టెస్ట్ మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేశాడు. అలాగే పంత్‌కంటే ముందు దక్షిణాఫ్రికా మీద 2019లో రోహిత్ శర్మ 2015లో అజింక్య రహానే 2014లో ఆస్ట్రేలియా మీద విరాట్ కోహ్లీ ఇలా ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేశారు. మొత్తంగా భారత బ్యాటర్ల జాబితాలో ఏడో వ్యక్తిగా పంత్ స్థానం సంపాదించుకున్నాడు.

### వరుసగా మూడో సెంచరీ!

అయితే ఇంగ్లాండ్ గడ్డ మీద భారత్ తరఫున ఈ రికార్డు సాధించింది ఇప్పటి వరకు ఒక్క రిషభ్ పంత్ మాత్రమే. అలాగే పంత్‌కిది ఓ రకంగా వరుసగా మూడో సెంచరీ అవుతుంది! ఈ టెస్ట్ మ్యాచ్‌కంటే ముందు ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మీద పంత్ 118 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు 44 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన పంత్ 8 సెంచరీలు చేశాడు. ఇందులో రెండు తాజాగా లీడ్స్ టెస్ట్‌లోనే సాధించాడు.

అమలాపురం
జూన్ 25,
బుధవారం 2025

CINIMA NEWS

https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక

# దీపిక, మృణాల్, జాన్వీ ఒకే ఫ్రేమ్ లోనా?



మరో ఇద్దరు నాయికలకు కథలో అవకాశం ఉండటంతో ఛాలా మంది భామల పేర్లే తెరపైకి వస్తున్నాయి.ఐకాన్ స్టార్- అట్లీ సినిమాలో హీరోయిన్లు ఫైనల్ అయ్యారా? ముగ్గురు భామల ఎంపిక ప్రక్రియ పూర్త యిందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. బన్నీ 22వ చిత్రం ముంబైలో అధికారికంగా ప్రారంభ మైన సంగతి తెలిసిందే. రెగ్యులర్ షుటింగ్ మొదలైందా? లేదా? అన్నది ఇంకా ఎలాంటి సమాచారం లేదు. అలాగే సిని మాలో హీరోయిన్లు ఎవరు ఎంపికయ్యారు? అన్నది కూడా రివీల్ చేయలేదు. అధికారి కంగా దీపికా పదు కొణే ఎంట్రీ ఒక్కటే ఖరారైంది.మరో ఇద్దరు నాయికలకు కథలో అవకాశం ఉండటంతో ఛాలా మంది భామల పేర్లే తెరపైకి వస్తున్నాయి. జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే ఇలా కొంత మంది పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ తాజా సమాచారం ఏంటంటే? మరో ఇద్దరు నాయిల్ని కూడా మేకర్స్ ఖరారు చేసినట్లు తెలిసింది. మృణాల్ ఠాకూర్ ని సెకెండ్ లీడ్ కి, థర్డ్ లీడ్ లో జాన్వీ కపూర్ ని ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది.అట్లీ ఇద్దరిపై టెస్ట్ షుట్ నిర్వహించి ఎంపిక చేసాడుట. ఇదే నిజమైతే తెరంతా అందాల జాతరే. దీపిక, మృణాల్, జాన్వీ కపూర్ ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తే ఆ రచ్చ ఎలా ఉంటుందో ఊహకే అందదు. ఇంత వరకూ ఈ త్రయం కలిసి నటించింది లేదు. వీళ్లిద్దరికంటే దీపిక సీనియర్. స్టార్ డమ్ పరంగానూ తిరుగులేని నాయిక. కానీ పెర్ఫార్మెన్స్ లో మాత్రం మృణాల్ కి పోటీ కాదు. నటిగా మృణాల్ కే ఎక్కువ మార్కులు పడతాయి.జాన్వీ కపూర్ తో పోలికి చేసినా? అదే పరిస్థితి. అందుకే మృణాల్ ని సెకెండ్ లీడ్ లో పెట్టినట్లు తెలు స్తోంది. కానీ క్రేజ్ పరంగా చూస్తే జాన్వీ కపూర్ కంటే ఓ మెట్టు కిందనే ఉంటుంది మృణాల్. మరి ఈ సినిమాలో ఈ ముగ్గుర్నీ అట్లీ ఎలా బ్యాలెన్స్ చేస్తాడు? అన్నది చూడాలి. హీరోయిన్లను అందంగా చూపిం చడంలో అట్లీ ఎక్స్ పర్ట్ కాదు. హీరోయిన్ల పాత్రలకు స్కోప్ పర్వాలేదు. మరీ పాటలకే పరిమితం చేయడం.

## ఫోటో క్లిక్



శ్రీలీల

# 'తమ్ముడు' నుంచి జై 'బగళాముఖి' సాంగ్ రిలీజ్




'సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మూవీ 'తమ్ముడు'. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, బేబీ శ్రీరామ్ దిత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న 'తమ్ముడు' సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. మంగళవారం 'తమ్ముడు' సినిమా నుంచి 'జై బగళాముఖీ..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు సాహిత్యాన్ని అందించగా, అజనీష్ లోకనాథ్ ఆధ్యాత్మిక ట్యూన్ తో కంపోజ్ చేశారు. సింగర్ అబీ వీ ఆకట్టుకునేలా పాడారు. 'జై బగళాముఖీ..' పాట ఎలా ఉందో చూస్తే 'జై బగళాముఖీ, జై శివనాయకీ, జై వనరూపిణీ, జై జయకారిణీ, విద్రుమ రూపిణి, విభ్రమ కారిణి, గగనఛత్ర వింధ్యాచలవాసిని, వీర విహారిణి, క్షుద్ర విదారిణి, సర్వజీవ సంరక్షిణి జననీ%ా%' అంటూ సాగుతుంది ఈ పాట. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి మహిమను కీర్తిస్తూ గ్రామ జాతర వేడుక సందర్భంగా 'జై బగళాముఖీ..' పాటను చిత్రీకరించారు.



# కన్నప్ప' బుకింగ్స్ ప్రారంభం


విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమా ఈనెల 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా టికెట్ అమ్మకాలు ప్రారంభించారు. సోమవారం నుంచి ఉత్తర అమెరికాలో, 25 నుంచి భారతదేశం అంతటా టిక్కెట్ల అమ్మకాలు ప్రారంభం కానున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 5,400 స్క్రీన్లలో భారీఎత్తున విడుదల కానుంది. మనదేశంలో ఈ మూవీని 4,300కు పైగా స్క్రీన్లలో రిలీజ్ చేయబోతోన్నారు. ప్రతి ప్రీమియం-ఫార్మాట్ ఆడిటోరియం (ఐమ్యాక్స్ స్క్రీన్, 4 డీఎక్స్‌తో సహా)లో బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక ఓవర్సీస్‌లో 1,100పైగా స్క్రీన్లు, 200లకు పైగా యూస్ ప్రీమియర్లను ప్లాన్ చేశారు.

# మెగా హీరో మామూలుగా పెంచట్లేదుగా..!



మెగా ఫ్యామిలీ నుంచి వచ్చినప్పటికీ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ కోసం ప్రయత్నిస్తున్న హీరో వరుణ్ తేజ్. మెగా ట్యాగ్‌ను పెద్దగా వినియోగించుకోకుండా కెరీర్ ఆరంభం నుంచి చాలా కష్టపడుతూ ఇండస్ట్రీలో ఎదుగుతూ వచ్చిన వరుణ్ తేజ్ ప్రస్తుతం మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఒక సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమా కోసం కండలు పెంచాడు. ఆ కండలు కంటిన్యూ కావాలన్నా కూడా రెగ్యులర్‌గా గంటల తరబడి వర్కౌట్స్ చేస్తూ ఉండాలి. వరుణ్ తేజ్ తన ఫిజిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. తాజాగా జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటోను షేర్ చేశాడు. మిర్రర్ సెల్ఫీలో వరుణ్ తేజ్ ఫిజిక్ బాగుందని, అతడు కండలు పెంచాడని క్లియర్‌గా తెలుస్తుందని కామెంట్స్ వస్తున్నాయి.హీరోగా వరుణ్ తేజ్ ఈ మధ్య కాలంలో ఆశించిన స్థాయిలో కమర్షియల్ సక్సెస్‌ను దక్కించుకోలేక పోయాడు. అయితే గత ఏడాదిలో వచ్చిన మట్కా సినిమాలో విభిన్నమైన మేకోవర్‌లో కనిపించడం ద్వారా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నాడు. అంతే కాకుండా ఆ సినిమాలో యాక్టింగ్‌తోనూ మంచి పేరును సొంతం చేసుకున్నాడు. ఆకట్టుకునే కథ, కథనంతో ఆ సినిమా వచ్చినా కూడా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. ఆ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్న వరుణ్ తేజ్ కి నిరాశే మిగిలింది. మెగా ఫ్యాన్స్ సైతం మట్కా విషయంలో ఒకింత ఆవేదన వ్యక్తం చేస్తూ ఇంకాస్త బెటర్‌గా సినిమాను చేస్తే బాగుండేది అనే అభిప్రాయంను వ్యక్తం చేశారు.వరుణ్ తేజ్ 2019లో ఎఫ్ 2, గద్దలకొండ గణేష్ సినిమాలతో విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఎఫ్ 3 సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు. ఆ తర్వాత చేసిన గని, గాండీవదారీ అర్జున సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడ్డాయి. ఇలాంటి సమయంలో ఏ విషయంలోనూ అజాగ్రత్తగా ఉండకూడదు అనే ఉద్దేశంతో చాలా సీరియస్‌గా డైట్‌ను ఫాలో అవుతున్నాడు. అంతే కాకుండా ఫిజిక్ విషయంలో అస్సలు రాజీ పడకుండా ప్రతి రోజు గంటల తరబడి వర్కౌట్‌లు చేస్తున్నాడు. వరుణ్ తేజ్ కెరీర్ ఆరంభం నుంచి కనిపించిన తీరుగా కాకుండా ఈ సినిమాలో విభిన్నంగా కనిపించడం కోసం ఈ కఠోర వర్కౌట్స్ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. కండలు ఓ రేంజ్‌లో పెంచుతున్న వరుణ్ తేజ్‌కి ఏ మేరకు సక్సెస్ దక్కుతుంది అనేది చూడాలి.

# ప్రేమలో మునిగితే, తికమక అవడం ఖాయం



గత కొన్నాళ్లుగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్, త్రిష కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్నాయి. విజయ్, త్రిష ఇద్దరూ రిలేషన్ లో ఉన్నారని పుకార్లు బాగా వస్తున్నాయి. ఆ పుకార్లకు తగ్గట్టుగానే త్రిష రీసెంట్ గా విజయ్ పుట్టినరోజున ఇద్దరూ కలిసి దిగిన ఓ స్పెషల్ ఫోటోను షేర్ చేస్తూ దానికి హగ్ ఎమోజీని జోడించి మరీ అతనికి విషెస్ తెలిపింది.అక్కడితో అయిపోలేదు. త్రిష షేర్ చేసిన ఆ ఫోటోకు ఆమె తల్లి కూడా లవ్ సింబల్స్ ను యాడ్ చేసి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టింది. దీంతో త్రిష, విజయ్ మధ్య ప్రేమ నడుస్తుందని అందరూ ఫిక్సై పోయారు. గత కొన్నాళ్లుగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని పలుమార్లు మీడియాలో వార్తలొచ్చినప్పటికీ ఈ విషయంపై వారిద్దరూ ఎప్పుడూ ఖండించకపోవడం గమనార్హం.అయితే ఈ రూమర్లపై ఇప్పుడు త్రిష ఇన్‌డైరెక్ట్ గా రెస్పాండ్ అయింది. ఇన్‌స్టాలో త్రిష ప్రేమపై ఓ ఓ స్టోరీ పెట్టగా ఇప్పుడు ఆ స్టోరీ హాట్ టాపిక్ గా మారింది. ప్రేమలో మునిగిపోతే, అది మిగిలిన అందరినీ తికమకకు గురిచేస్తుందని ఆ స్టోరీలో త్రిష పోస్ట్ చేసింది. త్రిష, విజయ్ ప్రేమలో ఉన్నారని వార్తలు ఎక్కువవుతున్న నేపథ్యంలోనే త్రిష ఈ స్టోరీ పెట్టిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.అయితే త్రిష, విజయ్ లవ్ లో ఉన్నారనే వార్తలు ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చినవి కాదు. ఎప్పట్నుంచో ఈ గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. వీరిద్దరూ కలిసి ప్రయాణించడం, హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా ఆ వార్తలకు ఆజ్యం పోశాయి. త్రిష, విజయ్ కలిసి మొదటిసారిగా 2004లో గిల్లీ అనే సినిమాలో నటించగా, ఆ తర్వాత 2006లో ఆది అనే సినిమా చేశారు. రీసెంట్ గా లియో సినిమా చేయగా, గతేడాది విజయ్ నటించిన గోట్ సినిమాలో కూడా త్రిష స్పెషల్ సాంగ్ చేసింది. తన ఇన్నేళ్ల కెరీర్లో ఎప్పుడూ చేయని స్పెషల్ సాంగ్ కూడా త్రిష విజయ్ కోసమే చేసిందని వార్తలొచ్చిన సంగతి తెలిసిందే.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: tregistration telugurastram2016@gmail.com, Phone No. 8074368339